జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT


Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 4 సంచిక 274 | హైదరాబాద్, జులై 24 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# అట్టహాసంగా ఆటల పండుగ ప్రారంభం




టోక్యో,జులై 23, ప్రజాపాలన ప్రతినిధి: మెగా స్పోర్టింగ్ ఈవెంట్ ఒలింపిక్స్ ప్రారంభమయ్యాయి. జపాన్ రాజధాని టోక్యో ఆతిథ్యమిస్తున్న 32వ ఒలింపిక్స్ ఓపెనింగ్ సెర్మనీ మొదలైంది. జపాన్ చక్రవర్తి నరుహిటో ఈ గేమ్స్‌ను ప్రారంభించారు. ప్రతిసారీ ఎంతో అంగరంగ వైభవంగా జరిగే వేడుకలను ఈసారి ప్రేక్షకులు లేకుండానే సింపుల్‌గా నిర్వహిస్తున్నారు. టీమ్స్ పరేడ్‌లో పాల్గొనే అథ్లెట్ల సంఖ్యను కూడా ఈసారి పరిమితం చేశారు.ఇండియా తరఫున కేవలం 19 మంది అథ్లెట్లు, ఆరుగురు అధికారులు మాత్రమే పాల్గొంటున్నారు. ఈ గేమ్స్‌లో ఇప్పటి వరకూ అత్యధికంగా భారత్ నుంచి 127 మంది అథ్లెట్లు పోటీ పడుతున్నారు. మొత్తంగా ఆగస్టు 8 వరకు జరిగే ఒలింపిక్స్‌లో 11,500 మంది అథ్లెట్లు తలపడనున్నారు. 42 వేదికల్లో జరిగే విశ్వక్రీడల్లో 205 దేశాలతో పాటు ఓ శరణార్థి జట్టు కూడా పాల్గొననుంది. ఈ ఓపెనింగ్ వేడుకలకు హాజరైన అతిథుల్లో అమెరికా ఫస్ట్ లేడీ జిల్ బైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ఉన్నారు.

## ఓపెనింగ్ సెర్మనీ పరేడ్‌లో పాల్గొన్న ఇండియన్ అథ్లెట్లు



ఒలింపిక్స్ ఓపెనింగ్ సెర్మనీలో భాగంగా అందులో పాల్గొనే అన్ని దేశాల అథ్లెట్లు పరేడ్ నిర్వహించడం ఆనవాయితీ. ఈ పరేడ్‌లో ప్రాచీన, ఆధునిక ఒలింపిక్స్ జన్మస్థలమైన గ్రీస్ టీమ్ అందరి కంటే ముందు ఉంటుంది. ఈసారి కూడా గ్రీస్ టీమ్ తరఫున షూటింగ్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్‌లో పాల్గొంటున్న అనా కొరకాకి, ఎలిఫ్‌తేరియోస్ పెట్రోనియాస్ గ్రీస్ జాతీయ పతాకాన్ని పట్టుకొని ముందు నడిచారు. జపాన్ భాష ప్రకారం ఆల్ఫాబెటికల్ ఆర్డర్‌లో టీమ్స్ పరేడ్‌లో పాల్గొన్నాయి. ఇండియన్ టీమ్ తరఫున మొత్తం 19 మంది అథ్లెట్లు, ఆరుగురు అధికారులు ఈ పరేడ్‌లో పాలుపంచుకున్నారు. ఆరుసార్లు వరల్డ్ చాంపియన్ అయిన బాక్సర్ మేరీ కోమ్, హాకీ టీమ్ కెప్టెన్ మన్‌ప్రీత్ సింగ్ త్రివర్ణ పతాకంతో ముందు నడిచారు. ఎన్నడూలేని విధంగా ఈసారి 127 మంది అథ్లెట్ల బృందంతో ఇండియా వెళ్లినా.. ఓపెనింగ్ సెర్మనీలో మాత్రం వారి సంఖ్య 19కే పరిమితమైంది. ఒలింపిక్స్ చరిత్రలో కేవలం రెండోసారి మాత్రమే ఓ ఒలింపిక్ శరణార్థి టీమ్ పరేడ్‌లో పాల్గొన్నది.



## భారత క్రీడాకారులకు ... కేసీఆర్ శుభాకాంక్షలు

హైదరాబాద్ : జపాన్ రాజధాని టోక్యోలో నేటి నుంచి ప్రారంభం కానున్న 32వ ఒలింపిక్స్ క్రీడల్లో పాల్గొంటున్న భారత క్రీడాకారులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాలు పాల్గొనే ఒలింపిక్స్, విశ్వానికి శాంతి సౌభ్రాతృత్వాలను విరజిమ్మే ఆటల సింగిడికి ప్రతిరూపంగా నిలుస్తాయని సీఎం అభివర్ణించారు. ఒలింపిక్స్ క్రీడల్లో విజయాలు సాధించి, స్వర్ణాలతో పాటు పలు పతకాలు గెలిచేలా భారత క్రీడాకారులకు శుభం జరగాలని సీఎం కోరుకున్నారు. భారతదేశ కీర్తి పతాకాన్ని విశ్వవేదికపై మరోసారి ఎగరేయాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు.

## శ్రీశైలం హైవేపై రెండు కార్లు ఢీకొని ఏడుగురు మృతి



నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న కార్లు ఎదురెదురుగా ఢీకొని ఏడుగురు ఘటనాస్థలంలోనే మృతి చెందారు. (మిగతా 2లో..)

## ఏరోస్పేస్ రంగంలో క్రియాశీల రాష్ట్రంగా తెలంగాణ: కేటీఆర్



హైదరాబాద్ : ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని, ఈ రెండు రంగాల్లో దేశంలోనే తెలంగాణ క్రియాశీల రాష్ట్రంగా ఆవిర్భవించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. నగరంలోని హోటల్ తాజ్‌కృష్ణలో టాటా బోయింగ్ 100వ అపాచీ ఫ్యూజ్‌లేజ్ డెలివరీ వేడుక జరిగింది. ఇప్పటి వరకు 100 అపాచీ హెలికాప్టర్ల ఫ్యూజ్‌లేజ్ భాగాలను టాటా సంస్థ తయారు చేసింది. అపాచీ ఫ్యూజ్‌లేజ్ డెలివరీ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిశీల విధానాలు, మౌలిక సదుపాయాల కల్పనతో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో గత ఐదేళ్ళలో అపూర్వమైన వృద్ధిని తెలంగాణ సాధించిందని తెలిపారు. వ్యయ సమర్థతలో హైదరాబాద్‌లోని ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం.. ఎఫ్‌డీఐ ఫ్యూచర్ ఏరోస్పేస్ (మిగతా 2లో..)



## నాగర్‌కర్నూల్ ప్రమాదంపై ప్రధాని సంతాపం

నాగర్‌కర్నూల్: జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాని మోడీ సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున పరిహారాన్ని ప్రధాని ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి రూ. 50 వేల పరిహారాన్ని ప్రధాని మోదీ ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రధాని మోదీ ప్రార్థించారు.


















# డివిజన్లలో భారీ వర్షం...

## మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో జనం ఇక్కట్లు పొంగిపొర్లుతున్న వాగులు, కుంటలు



మెట్ పల్లి, జూలై 23 (ప్రజాపాలన ప్రతినిధి): మెట్ పల్లి డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు, అన్ని గ్రామాలలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో పట్టణంలోని పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పలు ఇళ్లలోకి వర్షం వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్షపు నీటితో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. రహదారిపైకి వర్షపు నీరు వచ్చి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రధానంగా పట్టణంలోని కళనగర్, రాంనగర్, సుల్తాన్ పుర శివారుల్లో వర్షపు నీరు కాలనీలో అధికంగా నిలిచిపోయింది. పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం, మడేలయ్యా గుడులు వట్టివాగు సమీపంలో ఉండగా ఆలయాల్లోకి భారీగా నీరు నిలిచింది. అదేవిధంగా మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని గ్రామాల్లో వర్షం అధికంగా కురిసింది. దీంతో చెరువులు, కుంటలు నిండిపోయాయి. ఇబ్రహీంపట్నం మండలంలోని ఇబ్రహీంపట్నం- వర్షకొండ, యామపూర్-పకీర్ కొండాపూర్, కోమటి కొండాపూర్-ఎర్దండి గ్రామాలకు వెళ్లే రహదారి నీట మునిగి రాకపోకలు కొద్దిసేపు నిలిచిపోయాయి. చెరువుల కట్టలు తెంచుకొని పంట పొలాలు నీట మునిగాయి. ఈదురు గాలులు రావడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. సకాలంలో స్పందించిన మున్సిపల్, పంచాయతీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. మెట్ పల్లిలోని పలు ప్రాంతాల్లో వరద నీరు నిలిచి పొగ నీరు వెళ్లేందుకు మున్సిపల్ అధికారులు జేసిబి సహాయంతో తవ్వకాలు చేపట్టారు. కాగా వర్షాలు తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

## మత్స్యకారులని ప్రభుత్వం ఆదుకోవాలి

### చిన్న మెట్ పల్లి, జోగన్ పల్లి మత్స్య కార్మికుల వేడుకోలు



కోరుట్ల, జూలై 23 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండలం చిన్న మెటుపల్లి, జోగన్ పల్లి గ్రామంలో గత రెండు రోజుల నుంచి భారీ వర్షాలకు చిన్న మెట్ పల్లిలోని ఎల్లమ్మ చెరువు, జోగన్ పల్లిలోని చెరువు ఉప్పొంగడంతో అందులో ఉన్న చేపలు చాలా వరకు చనిపోవడం జరుగుతుంది. మరికొన్ని మత్తడి దూకి చాలా వరకు చేపలు గంగలోకి వెళ్ళిపోవడం జరుగుతుందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా ఆరు టన్నుల చేపలు మత్తడి దూకి కిందికి పోవడం జరిగిందని,అలాగే చాలా వరకు చేపలు చనిపోయాయి.సుమారుగా ఐదు లక్షల నుంచి ఆరు లక్షల వరకు నష్టం జరిగిందని ముఖ్యమంత్రి కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మత్స్యకారులకు న్యాయం జరిగేల చూడాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు..

## అకాల వర్షానికి దెబ్బతిన్న పీ.పీ.వీ, స్మశాన వాటికను పరిశీలించిన జెడ్పీటీసీ



కోరుట్ల, జులై 23 (ప్రజాపాలన ప్రతినిధి):గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోరుట్ల మండలం లోని పైడిమడుగు గ్రామంలో మండల జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, గ్రామ సర్పంచ్ ధమ్మ భీమరెడ్డితో కలిసి పర్యటిస్తూ అకాల వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న పల్లె ప్రకృతి వనం, స్మశానవాటికలను పరిశీలించారు. దెబ్బతిన్న వీటిని స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు దృష్టికి తీసుకెళ్ళి మళ్ళీ యదావిధి స్థితికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారని సర్పంచ్ భీమా రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జోగన్ పల్లి గ్రామసర్పంచ్ దుంపల నర్సు రాజా నర్సయ్య, సర్ప రాజ్ పూర్ సర్పంచ్ , పైడిమడుగు మాజీ సర్పంచ్ లు పాల్గొన్నారు.

## శ్రీశైలం హైవేపై రెండు కార్లు ఢీకొని ఏడుగురు మృతి

(మొదటి పేజీ తరువాయి)

మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. అచ్చంపేట మండలం చెన్నారం గేట్ సమీపంలో హైదరాబాద్ - శ్రీశైలం రహదారిపై ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాద ధాటికి రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. మృతదేహాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి.విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణంగా కావచ్చని భావిస్తున్నారు.

## ఏరోస్పేస్ రంగంలో క్రియాశీల రాష్ట్రంగా తెలంగాణ: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సిటీస్ ర్యాంకింగ్స్ 2020లో ప్రపంచంలో నంబర్ వన్ ర్యాంకు సాధించిందని అని కేటీఆర్ గుర్తు చేశారు. ఏరోస్పేస్ రంగంలో అపూర్వమైన వృద్ధి సాధించిన నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ.. 2018, 2020 సంవత్సరాల్లో బెస్ట్ స్టేట్ అవార్డును తెలంగాణకు ప్రకటించిందని కేటీఆర్ తెలిపారు.ఏరోస్పేస్ రంగంలో తెలంగాణకు అద్భుత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. డీఆర్‌డీవో, బీడీఎల్, ఈసీఐఎల్, బీఈఎల్, హెచ్ఏఎల్ వంటి ఎన్నో సంస్థలకు హైదరాబాద్ నిలయంగా మారిందన్నారు. ఏరోస్పేస్ సరఫరా గొలుసుకు హైదరాబాద్ అనుకూలంగా ఉందని ఉద్ఘాటించారు. బెంగళూరు కంటే హైదరాబాద్‌లోనే మెరుగైన వసతులు ఉన్నాయన్నారు. ఆదిభట్ల, ఎలిమినేడులో డిఫెన్స్ కారిడార్లు ఏర్పాటు చేశామన్నారు. టీ హబ్ ద్వారా అనేక ఇన్నోవేషన్లు రూపొందిస్తున్నారు. కరోనా సమయంలో ఉత్పత్తిపై ఎలాంటి ప్రభావం పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. టీఎస్ ఐపాస్ ద్వారా 15 రోజుల్లోనే పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నామని కేటీఆర్ చెప్పారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కల్వర్టులు, వాగుల వద్ద రహదారులపై జాగ్రతలు పాటించాలి

### విపత్కర పరిస్థితుల్లో డయల్ 100 ద్వారా సమాచారం అందించాలి

### మెట్ పల్లి డీఎస్పీ గౌస్ బాబా



మెట్ పల్లి, జూలై 23 (ప్రజాపాలన ప్రతినిధి): గత మూడు రోజులుగా మెట్ పల్లి డివిజన్ పరిధిలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా కరెంటు ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను ముట్టుకోకుండా చిన్నపిల్లలను దూరంగా ఉంచాలని మెట్ పల్లి డీఎస్పీ గౌస్ బాబా సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ డివిజన్లలోని మెట్ పల్లి, కోరుట్ల పట్టణాలతో పాటు మల్లాపూర్, కథలపూర్, ఇబ్రహీంపట్నం, మేడిపల్లి మండలలాలకు చెందిన వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లు, పొలాలకి వెళ్ళే దారులు భారీ వర్షాల కారణంగా కొట్టుకోపోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. ఎక్కడైనా రోడ్లు, కల్వర్టులు తెగిపోయి రాకపోకలు నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడితే వెంటనే సంబంధిత స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇస్తే స్థానిక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటారని ఆయన చెప్పారు. చెరువులు, కుంటలు, వాగులు నీటితో నిండి ఉప్పొంగుతున్నాయని, వాగులు ప్రమాద స్థాయిలో పరుగులు పెడుతున్న సమయంలో ఎట్టి పరిస్థితుల్లో వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో పాడుబడిన బావులు, చుట్టూ కంచె లేని బావుల దగ్గర జాగ్రతగా ఉండాలని, వర్షం నీటితో రోడ్లు పూర్తిగా తడిసి ఉండే పరిస్థితులలో వాహనాలు రోడ్లపై తక్కువ వేగంతో వెళ్లాలని లేని యెడల ప్రమాదలకు గురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజా సేవలో పోలీస్ శాఖ ఎల్లపుడూ ముందుంటుందని డీఎస్పీ గౌస్ బాబా తెలిపారు. పాఠశాల తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సహకార రంగం ఫ్యూచర్ పై నీలినీడలు

జులై 7న జరిగిన కేంద్ర మంత్రివర్గ విస్తరణలో కొత్తగా సహకార మంత్రిత్వశాఖ ఏర్పాటుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇది రాష్రాల అధికారంలోకి చొరబడట మేనని విపక్షాలు ధ్వజమెత్తుతున్నాయి. సహకార సంఘాలు రాష్రాల పరిధిలోని అంశమని రాజ్యాంగం లోని ఏడో షెడ్యూల్ స్పష్టం చేస్తోందని కాంగ్రెస్, సీపీపీ, సీపీఎం తదితర ప్రధాన ప్రతిపక్షాలు గుర్తు చేస్తున్నాయి. ఇది సమాఖ్య విధానానికి గండికొట్టడమేనని అవి విమర్శిస్తున్నాయి. నిపుణుల నుంచి కూడా దాదాపు ఇలాంటి అభిప్రాయాలే వ్యక్తమవుతున్నాయి. మంత్రిత్వశాఖ ఏర్పాటుతోపాటు దానికి సారథిగా కరడుగట్టిన అమి త్ షా ను సారథిగా నియమించడం వెనక భారతీయజనతా పార్టీకి రహస్య అజెండా ఉందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే అలాంటిది ఏమీ లేదని, సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, తద్వారా ప్రజలకు మెరుగైన నాణ్యమైన సేవలు అందిం చడమే లక్ష్యమని భారతీయ జనతా పార్టీ వర్గాలు సమర్థించుకుంటు న్నాయి. సహకార రంగంలో ఉన్న లోటుపాట్లను సరిదిద్ది దానిని బలో పేతం చేయడమే లక్ష్యమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. క్షేత్రస్థాయిలో సహకార రంగం, రాజకీయ రంగం కలగాపులగంగా ఉన్నాయి. కొన్ని రాష్రాల్లో సహకార రంగం శక్తిమంతంగా ఉంది. రాష్ట్ర రాజకీయాలపైనా అది ప్రభావం చూపుతోంది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్ లో సహకార రంగంలోని పాల డెయిరీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. నాలుగు దశాబ్దాల క్రితమే ఈ రాష్ట్రంలోని 'ఆనంద్'లో డెయిరీ రంగానికి కురియన్ పునాదులు వేశారు. ఇప్పుడు ఇది దేశవ్యాప్తంగా విస్తరించింది. ఏపీలోని సంగం డెయిరీ రాజకీయంగా ఎంత శక్తిమంతమైనదో తెలిసిందే. మహారాష్ట్రలో బలంగా ఉన్న సహకార చక్కెర రంగం రాజకీయాలను పరోక్షంగా శాసిస్తోంది. ఈ రంగం నుంచి వచ్చిన నాయకులు కొంతమంది రాజకీయంగా అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్, ఆయన మేనల్లుడైన ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ సహకార రాజకీ యాల్లో అరంగ్రేటం చేసి ఎదిగిన వారే. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఒకప్పుడు అహమ్మ దాబాద్ సహకార బ్యాంకు ఛైర్మన్ గా పనిచేసి పైకొచ్చిన వారే కావడం గమనార్హం.మహారాష్ట్ర లోని శివసేన, కాంగ్రెస్, ఎన్ సీపీ సంకీర్ణ సర్కారును దెబ్బతీసేందుకే కొత్తగా సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. మహారాష్ట్ర సహకార రంగ రాజకీయాల్లో బీజేపీ వెనకబడి ఉందన్నది వాస్తవం. దీన్ని సరిదిద్ది కోవడమే తాజా ప్రయత్నమన్నది విశ్లేషకుల అంచనా. సహకార రంగంలో చేనత, బ్యాంకులు, డెయిరీలు విస్తరించి ఉన్నాయి. కొత్తగా తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాల ద్వారా ఆ రంగంపై పట్టు పెంచుకోవాలన్నది కేంద్రం వ్యూహం. అదే విదంగా తాజా మంత్రిత్వశాఖ ఏర్పాటు ద్వారా విభిన్న రంగాలపై నియంత్రణ సాధించాలన్నది బీజేపీ పెద్దల వ్యూహం గా కనపడుతోంది. దేశవ్యాప్తంగా సుమారు 1,94, 195 పాల సంఘాలు ఉన్నాయి. దాదాపు 330 సహకార చక్కెర కర్మాగారాలు ఉన్నాయి. నాబార్డ్ (నేషనల్ బ్యాంకు ఫర్ అగ్రికల్చరల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్) అంచనాల ప్రకారం 95,238 గ్రామ స్థాయిలో వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. 363 జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లు, పెద్దసంఖ్యలో రాష్ట్ర సహకార బ్యాంకులు కార్యకలాపాలు సాగిస్తున్నాయి.రాష్టాల సహకార బ్యాంకుల్లో రమారమి రూ.1,35,393 కోట్ల డిపాజిట్లున్నాయి. ఇంతకన్నా పెద్ద మొత్తంలో రుణాలను ఇవి అందజేస్తున్నాయి. జాతీయస్థాయిలో ఎలా ఉన్నప్పటికీ ఇప్పటికీ కిందిస్థాయిలో సహకార రంగం శక్తిమంతంగా ఉంది. ఇందులో బీజేపీ ప్రమేయం తక్కువే. కాంగ్రెస్, వామపక్షాలు, ప్రాంతీయ పార్టీలకే వీటిపై పట్టుంది. ఈ పరిస్థితిని అధిగమించి క్షేత్రస్థాయిలో పార్టీ పరంగా బలోపేతమయ్యేందుకు భాజపా పెద్దలు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగమే కొత్తగా సహకార మంత్రిత్వశాఖ ఏర్పాటు. దానికి ప్రధాని తరవాత అంతటి శక్తిమంతుడైన, ఆయనకు కుడిభుజంగా పేరొందిన అమిత్ షా ను సారథిని చేయడమన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. దీనిని తోసిపుచ్చడం కష్టమే మరి.



## పొలం పనులకు వెళ్లి వరద లో చిక్కుకున్న 21 మంది కూలీలు... రక్షించిన పోలీసులు, గ్రామస్థులు

కోరుట్ల, జూలై 23 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలం జోగన్ పెల్లి గ్రామంలో సైదు గంగారెడ్డి అనే రైతు పొలంలో బుదవారం రోజున వరి నాట్లు వేయడానికి 21 మంది మహిళలు వెళ్లగా భారీ వర్షాల కారణంగా చెరువు నిండి బయటకు ప్రవహించడంతో పొలంలోకి ఒక్కసారిగా నీరు ఉధృతం కావడంతో పొలంలోనే చిక్కుకపోవడం జరిగింది. దీంతో ఏమి చెయ్యలేక స్థానిక సర్పంచ్ దుంపల నర్సు రాజా నర్సయ్యకు ఫోన్ ద్వారా విషయం తెలిపగా వెంటనే స్పందించి పోలీస్ వారికి సమాచారం అందజేయడంతో అక్కడికి పోలీస్ సిబ్బందితో చేరుకున్న ఎస్ఐ సతీష్ గ్రామస్తుల సహాయంతో తాళ్లతో 21 మందిని బయటకు తీసుకురావడం జరిగింది. 21 మందిని రక్షించడంలో సంహరించిన పోలీస్ వారికి, గ్రామస్తులకు చిక్కుకున్నవారు, స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

## జలమయమైన కాలనీలను పరిశీలించిన ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్



జగిత్యాల, జులై 23 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కారణంగా జలమయం నీట మునగటంతో పట్టణంలోని 8వ వార్డ్ బేడ బుడగ జంగాల కాలనీని స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ పరిశీలించారు. పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న గుడిసెలు వర్షం కారణంగా పూర్తిగా నీట మునిగిపోవడంతో ప్రభుత్వం తరుపున 50 మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులను పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డా: రాచకొండ శ్రీనివాస్ డా: నాగరత్న ముందుకొచ్చి 30 మంది పేదలకు నిత్యవసరా సరుకులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బేడ బుడగ జంగాల కాలనీ వాసులంతా అత్యంత నిరుపేదలని కూలీ పనిచేసుకుని పూరి గుడిసెల్లో నివాసముంటున్న దళితులందరికి రాష్ట్రప్రభుత్వం తరుపున నూకపెల్లిలో నిర్మిస్తున్న 4520 ఇండ్లలో 700 ఇండ్లను కేటాయించేల చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షాలకు అధైర్యపడకుండా ఉండాలని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వారణాసి మల్లవ్వ తిరుమలయ్య కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్ వైద్యులు రాచకొండ శ్రీనివాస్ నాగరత్న ఎమ్మార్వో వెంకటేష్ డిటి రాజేంద్రప్రసాద్ ఆర్ఐ ఖాజీమ్అలీ భాస్కర్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోళ్లవాగు, గోదావరిని పర్యవేక్షించిన ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్



బీరుపూర్, జులై 23 (ప్రజాపాలన ప్రతినిధి): బీ ం ం ఎ ా ం మండలంలోని రోళ్లవాగు మరియు కమ్మునూర్ బ్రిడ్జి గోదావరి పరివాహక ప్రాంతాన్ని ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ పర్యవేక్షించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోళ్లవాగు ప్రాజెక్టు నీటి మట్టాన్ని కమ్మునూరు గ్రామంలో గోదావరి ఉధృతిని పరిశీలించి వరద ఉధృతికి జరిగిన నష్టాన్ని ఆయా గ్రామాల సర్పంచులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట ముప్పాల రాంచందర్ రావు, కోలుముల రమణ, నారపాక రమేష్, ఘర్షకుర్తి రమేష్, రిక్కల ప్రభాకర్, నల్ల మహిపాల్ రెడ్డి, ఏసుదాసు బందెల మరియా సుంచు నరేందర్, పర్వతం రమేష్, చిక్రం మారుతి రాంచందర్ గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు శిథిలమైన ప్రాంతాలను పర్యవేక్షించిన జడ్పీ చైర్పర్సన్ - దావ వసంత



జగిత్యాల, జులై 23 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల నియోజకవర్గంలో మెట్పల్లి పట్టణంలోని అష్టలక్ష్మి టెంపుల్ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ దర్శించుకుని అనంతరం పక్కన ఉన్న కెనాల్ యొక్క నీటి ప్రవాహాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుతో కలసి లోతట్టు మరియు పరీవాహక ప్రాంతాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుజాత ఎంపీపీలు సాయి రెడ్డి భేమేశ్వరి నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో ప్రజలందురు అప్రమత్తంగా ఉండాలి:కార్పొరేటర్ మోడల బాలకృష్ణ



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన న్యూస్ : వాతావరణ శాఖ అధికారులు నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించడం జరిగిందని స్థానిక కార్పొరేటర్ మోడల బాలకృష్ణ పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి లోతట్టు ప్రాంతాల కాలనీవాసులు అందరికీ మరొక నాలుగు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించడం జరిగిందిని ప్రజలందరూ కూడా అత్యంత జాగ్రత్త తో ఉండాలని ఏదైనా అవసరం అనుకుంటే స్థానికంగా ఉన్న కార్పొరేటర్లకు చెప్పాలని అలాగే భారతీయ జనతాపార్టీ కార్పొరేటర్లు కార్యకర్తలు అహర్నిశలు కంటికి రెప్పలా గా ప్రజలను కాపాడతారని ఏ కొంచెం ఆపద వచ్చినా మా కార్యకర్తలకు, మా దృష్టికి తీసుకురావాలని ప్రజలందరికీ మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులకు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి గొలుసుకట్టు చెరువుల కు శాశ్వత పరిష్కారం యుద్ధ ప్రాతిపదికన చూపించాలని అధికారులు అందరూ కూడా సెలవులు రద్దు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ గా కోరుతూ 37 వ డివిజన్ కార్పొరేటర్ మోడల బాలకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.

## ముంపు కాలనీలలో పర్యటించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ గ్రామంలోని శ్రీ సాయి బాలాజీ టౌన్ షిప్ ముంపుకు గురి అవుతుందిని తెలిసి పర్యటించిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. శాశ్వత ప్రణాళికను రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల కాలనీవాసులను సమస్యలు అడిగి తెలుసుకుని, వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్న అతి భారీ వర్షాలు కురుస్తాయని అన్నారు, ప్రజలందరూ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత నరసింహా రెడ్డి, కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, డి ఈ అశోక్ రెడ్డి, ఈ ఇ బిక్కు నాయక్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, స్థానిక నాయకులు సంరెడ్డి వెంకట్ రెడ్డి, రామిడీ రామ్ రెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, ముత్యాల కృష్ణ ,ఏనుగు రాంరెడ్డి, నాయకులు మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి, కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఉద్యోగుల నిరసన

### ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దని డిమాండ్



మంచిర్యాల బ్యూరో, జూలై 23, ప్రజా పాలన : కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం మానుకోవాలని ఎల్ఐసి ఉద్యోగులు జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయం ముందు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ లో ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసీలో ఐపీఓ పక్రియను ఆపాలని అన్నారు. ప్రత్యక్ష మార్కెటింగ్ ఉపసంహరించాలని. కోవిడ్ విపత్తులో ఏజెంట్లకు లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లో కె.రాందాస్ ,కె లక్ష్మీనారాయణ, ఎన్ శ్రీనివాస్, మూర్తి రమేష్, పురుషోత్తంత పాల్గొన్నారుదితరురు పాల్గొన్నారు.

## దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్



బెల్లంపల్లి జూలై 23 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణం లోని కాల్టెక్సు ఏరియాకి చెందిన అబ్దుల్ జోబార్ ముజాహిద్ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు బెల్లంపల్లి రూరల్ సిఐ కే,జగదీష్ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా బిజిగిరి షరీఫ్ కు వెళ్ళిన ముజాహిద్ ఇంట్లో ఎవరూ లేరని గమనించిన గుర్తుతెలియని దొంగలు దొంగతనానికి పాల్పడగా ముజాహిద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా, రాజ మమ్మద్ అనే వ్యక్తి కాల్టెక్స్లో అనుమానాస్పదంగా తిరుగుతుంటే విచారించగా చేసిన దొంగతనాన్ని ఒప్పుకొని దొంగిలించిన వస్తువులను అప్పగించగా కేసు నమోదు చేసి రిమాండుక్ తరలించినట్లు ఆయన తెలిపారు.

# రానున్న మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి



### రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులతో సమీక్ష సమావేశం

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 23 (ప్రజాపాలన) : వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రానున్న మూడు రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో వర్షానికి దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం వరదలు వర్షాలు చేపట్టాల్సిన చర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రాంతాలలో రహదారులు చెడిపోయాయని వాటిని వెంటనే మరమ్మతులు చేపట్టాలని అన్నారు. కొన్ని ప్రాంతాలలో లెవెల్ కాజ్వే లపై ఇంకా నీరు పారుతున్నాయని అక్కడ 24 గంటలు ప్రత్యేక టీమ్ నుంచి ఎవరూ కూడా కాజ్ వేలు దాటకుండా చూడాలన్నారు. గురువారం జిల్లాలో జరిగిన రెండు సంఘటనలలో వరదలో చిక్కుకున్న వారిని కాపాడడం కష్టంగా మారిందని, నీటి ద్వారా గుణపాఠం నేర్చుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్ డి,ఆర్,ఎఫ్, బృందాలు జిల్లాకు రావడానికు సమయం పడుతుందని, సింగరేణి ఆధ్వర్యంలో ఉన్న రెస్క్యూ టీం గోలేటి లో అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. గురువారం పెద్ద వాగులో చిక్కుకున్న వారిని సహకరించిన సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. వరదలు తగ్గుముఖం పట్టిన ప్రాంతాలలో పంచాయితీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలన్నారు. రెండు మూడు రోజులలో డెలివరీ అయ్యే గర్భిణీ స్త్రీ లను గుర్తించి ప్రమాదం లేని ప్రాంతాలకు తరలించారు. జిల్లావ్యాప్తంగా అన్ని విభాగాల్లో పనిచేస్తున్న వారికి రానున్న మూడు రోజులు ఎట్టిపరిస్థితిలో సెలవులు మంజూరు చేయకూడదన్నారు. ఒకవేళ అవసరం పడితే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలనికి హాస్టల్స్ సిద్ధం చేయాలన్నారు. కాగజ్ నగర్ ఏరియా లోని పలు మండలాలకు విద్యుత్ సరఫరా వెంటనే పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, వరుణ్ రెడ్డి, ఎస్పి వైవిఎస్ సుధీంద్ర, డి ఆర్ ఓ కథ సురేష్, డిఎస్పి అచ్చేశ్వర్ రావు,జిల్లాలోని అన్ని శాఖల అధికారులు,సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
E-mail : info.hyd@snehamacsltd.com Visit us : www.snehamacsltd.com
బహుజన బ్యాంకు నిర్మాణం కోసం
రండి.. కదలి రండి...!
బహుజన ఆర్థికాభివృద్ధితోనే కులరహిత సమాజం ఏర్పడుతుంది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్
బ్యాంకులు, బహుజనులకు అప్పులు సరిగా ఇవ్వట్లేదు అనేది బహిరంగ రహస్యం, స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీని గత 12 సం॥ల క్రితం స్థాపించి, 30 వేల కుటుంబాలకు ఆర్థిక పరమైన సేవలను అందిస్తూ.. డిపాజిట్ హోల్డర్లకు అధిక వడ్డీలను ఇస్తుంది.
బహుజనులకు విజ్ఞప్తి
మన బ్యాంకుల్ని మనం నిర్మించుకున్నపుడే బహుజనుల ఆర్థిక అభివృద్ధ జరుగుతుంది. బహుజన బ్యాంక్ నిర్మాణ క్రమంలో మీరు స్నేహ మాక్స్‌లో సభ్యులుగా చేరి, మీకు తోచిన విధంగా డిపాజిట్ చేసి అధిక వడ్డీని పొందుతూ మీ తోటి పేద బహుజనులకు సహరించండి.
స్నేహ పెన్షన్ స్కీమ్‌లో చేరండి
సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున
ఒక లక్ష డిపాజిట్ పై రూ. 11,000/- పొందండి.
నెలవారి వడ్డీ కూడా పొందే సౌకర్యం.
మీ డిపాజిట్ 7 సం.లో రెట్టింపు
బహుజన బ్యాంకు నిర్మాణంలో భాగస్వామ్యంకై
రండి... కదలిరండి...!
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్
Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & చైర్మన్
సంప్రదించండి
హైదరాబాద్ 7660027682 7842106355
పొన్నూరు 998991763
విజయవాడ 9000621111
తిరుపతి 94400 77239
విశాఖపట్నం 0891-2791205 7660027696

# ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 24, జులై 2021

## నిరంకుశ సర్కారుకు సైబర్ ఆయుధం

తీవ్రవాద కార్యకలాపాలు, తీవ్రమైన నేరాలను నివారించాలనే ఏకైక లక్ష్యం, ప్రయోజనంతోనే ప్రభుత్వ నిఘా సంస్థలు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలకు తమ ఉత్పత్తులను, సేవలను అందిస్తున్నామని ఎన్.ఎస్.ఓ తన అధికార వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇజ్రాయిల్ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన రక్షణ ఎగుమతుల నియంత్రణ సంస్థ పర్యవేక్షణ కింద ఈ లైసెన్సులు ఇవ్వబడతాయని తెలుస్తోంది. అంటే, భారత్‌లో ఏ ప్రైవేట్ సంస్థ కూడా వీటిని సమకూర్చుకోవడం అసాధ్యం. పైగా, హెచ్.డి. కుమారస్వామి సహాయకుడి ఫోన్ నెంబర్ పట్ల ఏ విదేశీ ప్రభుత్వానికి లేదా సంస్థకు ఆసక్తి వుంటుంది? లేదా జార?ండ్‌లో ఆదివాసీలను తమ భూముల నుండి వెళ్ళగొడుతున్న కార్యకలాపాలను వెలికి తీస్తున్న జర్నలిస్టు గురించి ఎవరికి కావాలి ? పెగాసస్ స్పైవేర్ కుంభకోణం కేవలం గోప్యతా హక్కును ఉల్లంఘించడం, అక్రమంగా నిఘా పెట్టడం, భద్రతా సంస్థల స్నూపింగ్‌కి సంబంధించినది మాత్రమే కాదు. అంతకంటే చాలా ఎక్కువే వుంది. పెగాసస్ మిలటరీ గ్రేడ్ స్పైవేర్ తో నిఘా విధించడం, హ్యాకింగ్ చేయడమనేది సరికొత్త స్థాయిలో వుంటుంది. దీనికి సంబంధించిన విస్తృతమైన దృశ్యం అస్పష్టంగా వుండకూడదు గత ఏడేళ్ళుగా నిర్మించుకుంటూ వచ్చిన విస్తృతమైన నిరంకుశవాద నిర్మాణంలో భాగమే ఈ పెగాసస్ ప్రాజెక్టు. నిరంకుశ హిందూత్వ పాలనను స్థాపించి, సుస్థిరం చేసేందుకు ఎటువంటి మార్గాలనైనా అనుసరిస్తామనే సందేశం దీని ద్వారా ఇస్తోంది. యు.ఎ.పి.ఎ మాదిరిగా, బీమా కోరెగావ్ కేసు లోని నిందితుల కంప్యూటర్లను హ్యాక్ చేసి అందులో మాల్‌వేర్‌ను పెట్టేందుకు...బెదిరించడానికి, జైలు శిక్ష విధించడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇతర కేంద్ర సంస్థలను ఉపయోగించినట్లుగా...ప్రత్యర్ధులపై పెగాసస్‌ను సైబర్ ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. ఇజ్రాయిల్ కంపెనీ ఎన్.ఎస్.ఓ తయారు చేసిన పెగాసస్ స్పైవేర్ వాడకం...భారత్‌లో ఏం వెల్లడిచేస్తోంది? ఎన్.ఎస్.ఓ డేటా బేస్ నుండి ఫ్రెంచి ఎన్‌జిఓ కు లీకైన ప్రపంచవ్యాప్తంగా వున్న 50 వేల ఫోన్ నెంబర్లలో దాదాపు వెయ్యి నెంబర్లు భారత్‌కి చెందినవే. పెగాసస్ స్పైవేర్‌కు నిఘా లక్ష్యాలుగా వీరు మారనున్నారు. వీరిలో 300 నెంబర్లను పరిశీలించి నిర్ధారించారు. ఈ జాబితాలో...ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, టి.ఎం.సి నేత అభిషేక్ బెనర్జీ వున్నారు. కర్నాటకలో కాంగ్రెస్–జెడిఎస్ ప్రభుత్వ అప్పటి ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి సహాయకుల నెంబర్లు వున్నాయి. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులు, వారిలో ఒకరు 2017లో కనీసం ఎం.పి కూడా కాదు. 40 మంది జర్నలిస్టులు, ఎన్నికల కమిషన్ సభ్యుడు ఒకరు, ఉమర్ ఖలీద్ వంటి విద్యార్థి కార్యకర్తలు, రైల్వే కార్మిక సంఘ నేత...ఇలా చాలా మంది వున్నారు.

ఈ స్పైవేర్‌ను ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు, వాటి ధోరణి స్పష్టమవుతోంది. అధికారంలో వున్న వారిని రక్షించేందుకు, ప్రతిపక్షాలను అస్థిరపరిచేందుకు, మీడియాలో పరిశోధనాత్మక గళాలను పర్యవేక్షించడానికి ఇది రూపొందించబడింది. అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి లైంగిక వేధింపుల గురించి ఫిర్యాదు చేసిన మహిళ, ఆమె బంధువుల ఫోన్ నెంబర్లను ఈ స్పైవేర్ అవసరం అనుకుంటే బ్లాక్‌మెయిల్ చేయడానికి ఈ స్పైవేర్‌ను ఎలా ఉపయోగిస్తున్నారో అర్ధమవుతోంది. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి, మన ప్రజాస్వామ్యాన్ని మసకబార్చేందుకు చేసిన కుట్రగా మోడీ ప్రభుత్వం ఈ పెగాసస్ డేటాబేస్ వెల్లడిని కొట్టిపారేస్తోంది. పార్లమెంట్‌లో కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ, ఆ జాబితా నిరాధారమైనదని ఎన్.ఎస్.ఓ చేసిన ప్రకటనను తమ వాదనకు సమర్థింపుగా ప్రస్తావించారు. అయితే పెగాసస్ స్పైవేర్‌ను కొనుగోలు చేసేందుకు ఏ ప్రభుత్వ సంస్థ అయినా ఎన్.ఎస్.ఓ ను సంప్రదించిందా లేదా అనేది వెల్లడించలేదు. దేశంలో అనధికారికంగా నిఘా విధించడం సాధ్యం కాదని మాత్రమే పునరుద్ఘాటించారు. ఎన్.ఎస్.ఓ నుండి స్పైవేర్‌ను ఉపయోగించడం గురించి తమకేమీ తెలియదని ప్రభుత్వం బూకరిస్తోంది. వాస్తవానికి, 2019లో కూడా ఇలాగే తిరస్కరించింది. పెగాసస్‌ను ఉపయోగించి భారత్‌లో 121 మంది ఫోన్లు హ్యాక్ అయ్యాయని ఆనాడు వాట్సప్ పేర్కొంది. ఆ జాబితాలో బీమా కోరెగావ్ కేసు నిందితుల్లో కొంతమంది వున్నారు. తీవ్రవాద కార్యకలాపాలు, తీవ్రమైన నేరాలను నివారించాలనే ఏకైక లక్ష్యం, ప్రయోజనంతోనే ప్రభుత్వ నిఘా సంస్థలు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలకు తమ ఉత్పత్తులను, సేవలను అందిస్తున్నామని ఎన్.ఎస్.ఓ తన అధికార వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇజ్రాయిల్ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన రక్షణ ఎగుమతుల నియంత్రణ సంస్థ పర్యవేక్షణ కింద ఈ లైసెన్సులు ఇవ్వబడతాయని తెలుస్తోంది.

అంటే, భారత్‌లో ఏ ప్రైవేట్ సంస్థ కూడా వీటిని సమకూర్చుకోవడం అసాధ్యం. పైగా, హెచ్.డి. కుమారస్వామి సహాయకుడి ఫోన్ నెంబర్ పట్ల ఏ విదేశీ ప్రభుత్వానికి లేదా సంస్థకు ఆసక్తి వుంటుంది? లేదా జార?ండ్‌లో ఆదివాసీలను తమ భూముల నుండి వెళ్ళగొడుతున్న కార్యకలాపాలను వెలికి తీస్తున్న జర్నలిస్టు గురించి ఎవరికి కావాలి?అందరి వేళ్ళు మోడీ ప్రభుత్వం, దాని భద్రతా సంస్థల వైపే చూపిస్తున్నాయి. ఇతర దేశాల్లో సాక్ష్యాధారాల విచారణ చూస్తే ఇది మనకు మరింత స్పష్టమవుతోంది. మెక్సికో లో మొత్తంగా 15 వేల మంది నెంబర్లు లక్ష్యంగా మారాయి. అందులో 50 మంది ప్రస్తుత అధ్యక్షుడు మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాడర్‌కు అత్యంత సన్నిహితులు. అధ్యక్షుని భార్య, పిల్లలు, సహాయకులు, డాక్టర్ అందరి నెంబర్లూ నిఘా నీడలోనే వున్నాయి. కానీ, 2017లో ఒబ్రాడర్ ప్రతిపక్ష నేతగా వున్నపుడు ఇదంతా జరిగింది.మొదటిసారిగా 2011లో రక్షణ మంత్రిత్వ శాఖ, తర్వాత జాతీయ భద్రతా నిఘా సర్వీసు, ఇతర ప్రభుత్వ భద్రతా బలగాలు ఈ పెగాసస్ స్పైవేర్‌ను తీసుకున్నారని మెక్సికన్ ప్రభుత్వం ధృవీకరించింది. పెగాసస్ స్పైవేర్‌ను సమకూర్చుకున్నామని మెక్సికో అంగీకరించినట్లు తెలుస్తోంది. కానీ భారత ప్రభుత్వం అలా చేయడానికి తిరస్కరిస్తోంది. అయితే జరిగిన పరిణామాల వరుస క్రమం చూస్తే విషయం తేటతెల్లమవుతోంది. 2017 జులైలో ప్రధాని నరేంద్ర మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించారని కొన్ని మీడియా సంస్థలు తెలిపాయి. ఇజ్రాయిల్‌లో పర్యటించిన తొలి భారత ప్రధాని మోడీనే. ఆ సమయంలోనే అంటే జులై లోనే భారత్‌లో స్పైవేర్‌ను ఉపయోగించారని తెలుస్తోంది. అయితే, మోడీ పర్యటనకు ముందుగా, ఆయన పర్యటనకు అవసరమైన సన్నాహాలు చేయడానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ మార్చిలో ఇజ్రాయిల్ వెళ్ళారు. మీడియాలో వచ్చిన అధికార సమాచారం ప్రకారం, భద్రతా సహకారానికి తీసుకోవాల్సిన కొత్త చర్యలపై చర్చించారని తెలిసింది. తీవ్రవాదం, భద్రతా రంగాల్లో మరింత బలమైన సంబంధాలు కోసం ఈ పర్యటనా సమయంలో కసరత్తు చేశారని తెలిసింది. ఇజ్రాయిల్ ఆయుధాలకు భారత్ అతి పెద్ద వినియోగదారు. అంతర్గత భద్రతా ప్రయోజనాలకు అవసరమైన పరికరాలు, సాంకేతికతను అందించడం లో కూడా ఇజ్రాయిల్ కీలకం. భారత్‌లో నిఘా, భద్రతా సంస్థలు ఉపయోగిస్తున్న పెగాసస్ స్పైవేర్ కూడా చాలా ఖరీదైనది. చట్టాలను ఉల్లంఘించినవారు, అన్ని చట్టవరమైన హద్దులను అతిక్రమించినవారి జవాబుదారీతనాన్ని నిర్ధారించడమనేది ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు, ప్రజల హక్కులను కాపాడేందుకు అత్యవసరం. మోడీ ప్రభుత్వం దీనికి తిరస్కరిస్తూ, దోషులను కాపాడాలని చూస్తున్నందున, ఉన్నత స్థాయిలో దర్యాప్తు జరపడం అనివార్యం. సుప్రీంకోర్టు ఇటువంటి విచారణపై చొరవ తీసుకుని, పర్యవేక్షించాలి.

# చైతన్య స్వరం జాషువ

(నేడు జాషువ వర్ధంతి సందర్భంగా..)



సమాజంలో సాటి మనుషుల సమస్యలకు స్పందించి చేసే రచనలు చైతన్య ప్రేరేపకాలుగా ఉంటాయి. గొప్పగా ఉంటాయి. అవి ఆ కవుల విశాల దృక్పథాన్ని చాటుతాయి. వాటిని విశ్లేషించే కోణం భిన్నంగా ఉంటుంది.సమస్యలను స్వయంగా అనుభవించిన వారి జీవితంలో నుంచి వచ్చిన కవిత్వానికి ఉండే బలం, శక్తి ఇంకా భిన్నంగా ఉంటుంది.తెలుగు భాషలో గొప్ప గొప్ప రచనలు చేసిన వారిలో జాషువ ఒకరు.తాను ఎదుర్కొన్న వివక్షతను కవిత్వంగా మలచడంతో జాషువ అణగారిన వర్గాలకిదగ్గరయ్యారు.శ్రీశ్రీ కవిత్వం జనులకు ఉత్తేజం కల్గిస్తుంది.ఉద్యమలవైపు వారిని పరుగెత్తిస్తుంది.జాషువకవిత్వం సమస్యలని విశ్లేషిస్తుంది. ప్రజలని ఆలోచింపజేస్తుంది.గుఱ్ఱం జాషువ 1895 సెప్టెంబర్ 28న వినుకొండ సమీపంలో చాట్రగడ్డపాడులో జన్మించారు.

ఉపాధ్యాయుడిగా జీవితం ప్రారంభించారు. 1956 నుంచి1960 వరకు ఆకాశవాణి మద్రాస్ కేంద్రంలో తెలుగు ప్రొడ్యూసర్ గా ఉద్యోగం నిర్వహించారు.ఆయన రచించిన 'క్రీస్తు చరిత్ర'కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.కవికోకిల,నవయుగ కవిచక్రవర్తి,కవితా విశారదగా పేరు పొందారు.జాషువ ప్రజల భాషలో కవిత్వం రాశారు.భరతమాతని నిత్య బాలింతతో పోల్చిన ఘనత ఆయనకే దక్కుతుంది.మనదేశంలో ప్రతిరోజు వేల సంఖ్యలో జనాభా పుడుతున్నారు.అయినా భరత మాత ఓపిగ్గా అందరిని పెంచుతుందని కవి భావం.ఫిరదౌసి లోఆయన ప్రకృతిని అద్భుతంగా వర్ణించారు.గిజిగాడు అనే ఖండకావ్యంలో మానవులకు కూడా సాధ్యంకాని విధంగాగిజిగాడు పక్షి గడ్డిపోచలతో గూడుని కట్టుకోవడాన్నిజాషువ చక్కగా వర్ణించారు.ఆయన రచనలలో గబ్బిలం విశిష్టమైనది.అందులో ఆయనశ్రమజీవుల గురించి ఇలా అంటారు,వాని రెక్కల కష్టంబు లేనినాడు/సశ్య రమ పండి పులకింప సంశయించు/వాడు చెమ్మటలోడ్చి ప్రపంచమునకి భోజనము బెట్టు వానికి భుక్తి లేదు. శ్రమజీవులు కష్ట పడి పంటలుపండించి ప్రపంచానికి అన్నం పెడతారు. తీరా వారు తిందాంఅంటే వారికి అన్నం ఉండదు అని కవి ఆవేదన వ్యక్తంచేశారు. జాషువ తన కవిత్వం ద్వారా మనదేశంలో అంటువ్యాధి లావ్యాపిస్తున్న అంటరానితనాన్నిప్రశ్నించారు.కుల వ్యవస్థకి వ్యతిరేకంగా గళమెత్తారు.కవి తన ఆవేదనని గబ్బిలం ద్వారా ఈ విధంగా తెలియజేస్తారు.పక్షి సుందరి! నీ చిన్ని కుక్షి నిండ/నిన్ని నీరంబు బలహారమున్న జాలు/నెన్ని దేశాలు తిరిగిన నేమి నీకు/ నీవు నా వలె బుట్టు బానిసవు కావు.ఓ గబ్బిలమా! నీది చిన్ని కడుపు,నీవు కడుపు నిండా తిని, దేశమంతా తిరగగలవు.నీకున్న స్వేచ్ఛ కూడా మాకులేదు అని అంటారు. నిమ్నవర్గాలవారు ఎదుర్కొనే వివక్షతను కవి చక్కగా వివరించారు. వారికి ఆలయాల్లోకి ప్రవేశంఉండేది కాదు. వారు అడుగడునా నేటికీ ఏదో ఒక రూపంలో వివక్షకు గురౌతున్నారు.రాజు కంటే కవి గొప్పవారంటారు జాషువ. ఆయన గాంధీ,నేతాజీల గురించి రాశారు.30 కి పైగా రచనలు ఆయన 1971 జులై 24న తుదిశ్వాస విడిచారు.ప్రతికూల పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని, ఒత్తిడిని అనుకూలంగా మలచుకుని, మనోబలంతో, స్వయం కృషితో సాధించలేనిదేదీ లేదని చాటిన జాషువ జీవితం, దానిని ప్రతిబింబించిన వారి కవిత్వం నేటి పాఠక లోకానికి స్ఫూర్తి దాయకం

**యమ్.రాం ప్రదీప్**
**తిరువూరు,9492712836**

# 'నిప్పుల కుంపటి'లో నివాసం!

కెనడా శీతల ప్రాంతాలలో 'పగళ్లన్నీ పగిలిపోయి నిశీథాలు విస్రిల్లే' వేడి! సాధారణంగా సదా చల్లగా ఉండే అమెరికా పశ్చిమ మండలాలలో కూడా అదే వేడిమి. సగటు ఉష్ణోగ్రత 50 డిగ్రీల సెల్సియస్! విస్మయకరమైన ఈ వాస్తవం చాటుతున్నదేమిటి? మన ధరిత్రిపై మన కళ్ళ ముందే వాతావరణ మార్పు సంభవిస్తోంది. అది అంతకంతకూ తీవ్రమవుతోందనే కాదూ? కెనడాలోని బ్రిటిష్ కొలంబియా రాష్ట్రంలో 500 మందిని వడగాడ్పులు బలిగొన్నాయి. పశు పక్ష్యాదులకు ఎనలేని నష్టం వాటిల్లింది. ఈ భయానక నరకానికి తోడు దావానలాలు. ఇదే విధమైన వడగాడ్పులు ఐరోపాను కూడా అతలాకుతలం చేస్తున్నాయి. ఈ ఏడాది ఐరోపా చవిచూస్తున్న ఉష్ణోగ్రతలు, వాతావరణాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో రికార్డు చేయడం ప్రారంభమైన తరువాత ఎన్నడూలేని రీతిలో గరిష్ఠంగా ఉండవచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. అవును, గత ఏడాది ఉష్ణోగ్రత రికార్డును బద్దలుగొట్టే మరో సంవత్సరాన్ని మనం చూడబోతున్నాం. వాస్తవమేమిటంటే ఈ వేడిగాడ్పులు యాదృచ్ఛికంగా వీస్తున్నవి కావు. కొట్టి పారేసేవి అంతకన్నా కావు. తాత్కాలిక వాతావరణ వైపరీత్యంగా పరిగణించే వీలులేని ప్రాకృతిక పరిణామ లేదా విపరిణామ ఫలితమవి. మానవ చర్యల ప్రభావిత వాతావరణ మార్పులు లేకుండా ఇటువంటి వడగాడ్పులు సంభవించడం పూర్తిగా అసాధ్యమని వాతావరణ శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. చారిత్రకంగా నమోదయిన వేడిగాడ్పుల తీవ్రత స్థాయి కంటే ఈ ఉష్ణోగ్రతలు మరింత అధికంగా ఉన్నాయని వారు భావిస్తున్నారు. ఉష్ణోగ్రతల పెరుగుదల ఫలితంగా ప్రతి వేయి సంవత్సరాలకు ఒకసారి ఇటువంటి ఉష్ణప్రళయం సంభవిస్తుందని వారు తెలిపారు. పారిశ్రామిక యుగాల పూర్వపు ఉష్ణోగ్రతల కంటే వర్తమాన ప్రపంచ ఉష్ణోగ్రతలు 2 డిగ్రీల సెల్సియస్ మేరకు అధికమయినప్పుడు ఇటువంటి వేడి గాడ్పులు ఐదు నుంచి పది సంవత్సరాల పాటు ప్రచండస్థాయిలో ఉంటాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ విపరీత పరిణామాలు మనకు తేటతెల్లం చేస్తున్న వాస్తవాలు: ఒకటి– మనం భావిస్తున్న దానికంటే వాతావరణ మార్పు శీఘ్రగతిన సంభవిస్తోంది. దాని పర్యవసానాలను ఎదుర్కొనేందుకు మనం సంసిద్ధంగా లేము.బీ రెండు– వాతావరణ మార్పుతో అతి వృష్టి పెరుగుతుంది. ఉష్ణ మండల తుఫానులు మరింత తరచుగా సంభవిస్తాయి. వడగాడ్పులు, శీతగాడ్పులు ప్రపంచ వ్యాప్తంగా పేదలను మరింతగా బాధల సుడిలోకి నెట్టివేస్తాయి. ప్రతి రుతువులోనూ వారి నిత్య జీవితానికి విఘాతం కలుగుతుంది.ఆరోగ్య పరిస్థితులు క్షీణిస్తాయి. జీవనాధారాలను కోల్పోయి కటిక పేదరికంలోకి జారిపోతారు. పేదలే కాదు ధనవంతులు సైతం ప్రకృతి ఆగ్రహాన్ని తప్పించుకోలేరు. కెనడాలో వడగాడ్పుల ఫలితంగా సంభవించిన వందలాది మరణాలు మనకొక హెచ్చరిక లాంటివి. సమీప భవిష్యత్తులోనే మనకు పెను విషాదాలు వాటిల్లనున్నాయనే కఠోర వాస్తవాన్ని అవి మనకు సదా గుర్తు చేస్తుంటాయి. నేను ఈ వ్యాసాన్ని రాస్తున్న సమయంలో కూడా భావి వైపరీత్యాలను తెలియజేస్తున్న సూచకాలను పట్టించుకోవడం లేదు. ఇక విరుచుకు పడనున్న ప్రాకృతిక ప్రమాదాలను నివారించే చర్యలను ఎలా చేపడతాం? వాతావరణ మార్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సాంకేతికతలు అన్నీ మనకు ఉన్నాయి. అయితే వాటిని మనం సరిగ్గా ఉపయోగించుకుంటున్నామా? లేదు. ముందస్తు నిరోధక చర్యలు చేపట్టడంలో ఏ మాత్రం జాప్యం జరిగినా సమస్య మరింత సంక్లిష్టమవుతుంది. పరిష్కారం అసాధ్యమైపోతుంది. ఉష్ణోగ్రతల పెరుగుదలనే తీసుకోండి. వాటికి అనుగుణంగా తమ జీవనశైలిని మార్చుకోవడానికి వీలుగా సమశీతోష్ణ ప్రాంతాలలోని ధనికులు తమ గృహాలను చల్లగా ఉంచుకునేందుకై ఎయిర్ కండిషనర్లపై మరింత ఎక్కువగా డబ్బును వెచ్చిస్తున్నారు. ఇది విద్యుత్ అవసరాలను గణనీయంగా పెంచుతోంది. ముఖ్యంగా విద్యుదుత్పత్తికి శిలాజ ఇంధనాలపై ఆధారపడుతున్న దేశాలలో హరిత గృహవాయువుల ఉద్గారాలు అధికమవుతున్నాయి. ఫలితంగా పర్యావరణ కాలుష్యం తీవ్రమవుతోంది. ఉష్ణీకరణ, శీతలీకరణ సాధనాల ముమ్మర వినియోగంతో మన నగరాలలో విద్యుత్ అవసరాలు పెరిగిపోతున్నాయి. ఢిల్లీలో ఉష్ణోగ్రతలు 27–28 డిగ్రీల సెల్సియస్ కు మించితే ఎయిర్ కూలర్ వినియోగం పెరుగుతుంది. ఉష్ణోగ్రత ఒక్కో డిగ్రీ పెరుగుతున్న కొద్దీ విద్యుత్ వినియోగం 190 మెగా వాట్ల మేరకు అధికమవుతుంది. మరింత విద్యుదుత్పత్తి అనివార్యమవుతుంది. హరిత గృహ వాయువుల ఉద్గారాలు పెరుగుతాయి. వాటితో పాటు ఉష్ణోగ్రతలూ పెరుగుతాయి.ఇదొక విష వలయం. ఉష్ణోగ్రతలు, విద్యుత్ మధ్య ఉన్న సంబంధానికి మరో కోణం కూడా ఉంది. మనం నివసించే గృహాల రూపరచనను కూడా పరిగణనలోకి తీసుకోవలసివుంది. ఉష్ణోగ్రత అంత ఎక్కువగా లేనప్పుడుకూడా తేమ ఉండడం, గాలి లేకపోవడం కద్దు. దీంతో మనం వాతావరణం వేడిగా ఉన్నట్టు భావిస్తాం. విద్యుత్ పంకాలు, ఎయిర్ కండిషనర్లతో ఇబ్బందికర పరిస్థితి నుంచి బయటపడతాం. సంప్రదాయ గృహ నిర్మాణ కళ ప్రకృతికి అనుగుణంగా ఉంటుంది. ఇంటి లోపల వేడి తక్కువగా ఉండేట్టు, కాంతి, గాలి బాగా వచ్చేందుకు వీలుగా పాతకాలపు భవనాలుఉండేవి. నవీన వాస్తు విజ్ఞానం భవన నిర్మాణాన్ని ప్రకృతికి అనుగుణంగా నిర్దేశించడం లేదు. దీనివల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అవన్నీ ఒక విష వలయంలో భాగమే. ఉష్ణోగ్రతల పెరుగుదలతో నీటి వనరులపై ఒత్తిడి పెరుగుతుంది. సాగు, తాగునీటికి దావానలాలను ఆర్పేందుకు భారీ పరిమాణంలో నీటి వినియోగం తప్పనిసరి. భూగర్భం నుంచి నీటిని తోడుకునేందుకు, దానిని రవాణా చేసేందుకు విద్యుత్‌ను వినియోగించుకోవడం అనివార్యం. మరి విద్యుత్ అవసరాలు పెరిగి, ఉత్పత్తి అధికమయినప్పుడు కాలుష్యకారక వాయువుల ఉద్గారాలు పెరుగుతాయి. ఇదొక అదుపులేని విష వలయం. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని మనం స్థానిక నీటి వనరులను గరిష్ఠంగా ఉపయోగించుకోవాలి. వాననీటిని సంరక్షించుకోవాలి. తద్వారా నీటి వినియోగంలో విద్యుత్ ప్రమేయాన్ని తగ్గించుకోవాలి. మన భూమి అంతకంతకూ వేడెక్కుతోంది. వేడి గాడ్పులు, శీత గాడ్పులు తీవ్రమవుతున్నాయి. ఇంధన వినియోగం సాధ్యమైనంత తక్కువగా ఉండేలా మన జీవనశైలులు మారాలి. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించుకొని తీరాలి. తక్కువ శక్తితో ఎక్కువ పని చేయగలగాలి. ఇవి, వాతావరణ మార్పుల నుంచి ఎదురవుతున్న సవాళ్లు. భగ భగ మండుతున్న భూమే ఆ సవాళ్ళనెలా ఎదుర్కొవాలో మనకు నేర్పుతుంది.

# పార్క్ స్థలంలో అక్రమంగా రోడ్లు.. పిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 81,84 అన్టిచ్ ఇండస్ట్రియల్ పార్కులో అక్రమంగా రోడ్డు నిర్మాణం చేపడుతున్న బాచుపల్లి డివిజన్ టీఆర్ఎస్ నాయకులు. బొల్లారం మున్సిపల్, మల్లంపేట్ మరియు బాచుపల్లి సరిహద్దులో వుండే బొల్లారం మున్సిపల్ ఇండస్ట్రియల్ పార్కులో మంగళవారం రోజునా అధికార టీఆర్ఎస్ నాయకులు ఇష్టం రాజ్యాంగ పార్క్ స్థలంలో రోడ్డు వేశారు. అయితే రోడ్డు వేస్తున్న విషయమై గత మంగళవారం రోజునా స్థానిక బీజేపీ నాయకులు అదనపు కలెక్టర్ రాజర్శిషా, తహసీల్దార్ దశరథ మరియు బొల్లారం కమీషనర్ రాజేందర్ కుమార్ కి ఈ విషయంపై పిర్యాదు చెయ్యడం జరిగింది.అధికారులు స్పందించి వెంటనే టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నవీన్ కుమార్ రోడ్డు పనులను నిలిపివేశారు. కానీ అధికారి అక్కడి నుండి వెళ్ళిపోగానే రాత్రికి రాత్రే రోడ్డు నిర్మాణం చేపట్టాడు రోడ్డు కాంట్రాక్టర్. శుక్రవారం రోజునా బీజేపీ నాయకులు రోడ్ నిర్మించిన స్థలం సందర్శించారు,రోడ్డు నిర్మాణం చేపట్టి రెండు రోజులయితున్న అధికారులు మాత్రం తూ తూ మంత్రాన పనిచేస్తున్నారని, బొల్లారం మున్సిపల్ సంబందించిన పార్కులో వేరేవాళ్లు రోడ్డు వేస్తున్న కమీషనర్ పటించుకోవడం లేదని, అధికారులను అడుగుతుంటే చెర్యలు తీసుకుంటాం, సమయం కావాలి అని అంటున్నారు కానీ ఒక పేదవాడి మీద వెంటనే ఆగమేఘాల పై చెర్యలు తీసుకుంటున్న అధికారులు ఎందుకని ఇప్పుడు స్పందించడం లేదు అని స్థానిక బీజేపీ నాయకులు మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే చెర్యలు తీసుకోకపోతే పై అధికారుల వరకు తీసుకెళ్తాము లేదంటే పెద్ద ఎత్తున ధర్నా చేపడుతాం అని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి,3వ వార్డు కౌన్సెలర్ టీ. సాయి కిరణ్ రెడ్డి, ఉదయ్ కిరణ్, మేఘన రెడ్డి, బద్రి రాజు, శ్రీను, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

## గిఫ్ట్ ఎ స్మైల్ కు ట్రై సైకిల్స్ పంపిణీ

**కేటీఆర్ జన్మదినం సందర్భంగా 101 ట్రై సైకిల్స్**

**కేటీఆర్ పిలుపుకు స్పందించిన ఎంపీ రంజిత్ రెడ్డి**




వికారాబాద్ 23 జూలై ప్రజాపాలన బ్యూరో : గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేయనున్నామని చేవెళ్ళ ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎంపీ మాట్లాడుతూ కేటీఆర్ జన్మదినం సందర్భంగా తన వంతుగా 101 మంది వికలాంగులకు మూడు చక్రాల వాహనాలను నేడు శనివారం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. వికలాంగులకు మూడు చక్రాల వాహనాలను పంపిణీ చేయాలని ట్విట్టర్ ద్వారా కేటీఆర్ ఇచ్చిన పిలుపుకు స్పందించానని అన్నారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వచ్చిన మొత్తం వికలాంగుల దరఖాస్తులకు తన సొంత నిధులతో వాహనాలను సమకూరుస్తానని ట్విట్టర్ ద్వారా తెలియచేశారు. ట్విట్టర్ మెస్సేజ్ ను చూసిన మంత్రి కేటీఆర్ ఎంపీ రంజిత్ రెడ్డిని అభినందించి ధన్యవాదాలుతెలిపారు. ప్రతి సంవత్సరం ప్రజలకు ఏదో ఒక సహాయ కార్యక్రమం చేపట్టాలనే లక్ష్యంతో వెళ్తున్నామని వివరించారు. ప్రజలు, నాయకులు మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఎంపీ రంజిత్ రెడ్డి చూపిన ఉదారతపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## కేటీఆర్ జన్మదినం వేడుకలు ఘనంగా జరుపుకోవాలి: మల్రాజ్ శ్రీనివాసరావు

బెల్లంపల్లి, జూలై 23, ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజి రెడ్డి ల ఆదేశం మేరకు ఈనెల 24 న టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకల్ని బెల్లంపల్లి ఏరియా లోని అన్ని గనులు , డిపార్ట్మెంట్ ల వద్ద కేకులు కట్ చేసి మొక్కలు నాటి ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు మల్రాజు శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిగరేణి ప్రాంతాల్లో నిర్వహించే జన్మదిన వేడుకలలో బాగంగా నిర్వహించే కార్యక్రమాల్లో ఎక్కడి అక్కడ హాజరు అయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అంగన్వాడీలోని పిల్లలకు పలకలు,కుర్చీలు అందజేసిన బీఎస్పీ పార్టీ నాయకులు



గుమ్మడిదల, 23, ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని కానుకుంట గ్రామంలోని మూడు అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్న పిల్లలకు పలకలు,చిన్ని కుర్చీలు బీఎస్పీ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పటాన్చేర్ నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్.బలరాం,బీఎస్పీ పార్టీ గ్రామ అధ్యక్షుడు టి.బాలు,కార్యకర్తలు తుడుం సాయిలు,పోతరాజు భాస్కర్,పోతరాజు నవీన్ తదితరులు పాల్గొన్నారు .

## ఆన్లైన్ విద్యపై ద్రుష్టి సారించాలి: సర్పంచ్ కె.రాజిరెడ్డి



పరిగి 23జూలై ప్రజా పాలన ప్రతినిధి:కరోన వైరస్ వల్ల విద్యార్థులు పాఠశాలలకు దూరంగా ఉండడం వల్ల ఆన్లైన్ విద్యపై ద్రుష్టి పెట్టాలని దోమ సర్పంచ్ కె. రాజిరెడ్డి అన్నారు.శుక్రవారం దోమ జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంపీటీసీ అనిత యాదయ్యగౌడ్,పాఠశాల చైర్మన్ బెస్త జ్యోతి లక్ష్మణ్,ఉపసర్పంచ్ గోపాల్ గౌడ్ లతో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణి చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ వైరస్ నేపథ్యంలో విద్యార్థులు ఇంటి దగ్గర ఉండి చదువుకునే రోజులు వచ్చినందున ప్రతి విద్యార్థి ఇంటి దగ్గర శ్రద్దతో ఆన్లైన్ క్లాసుల్లో పాల్గొనాలని సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు. స్మార్ట్ ఫోన్ లు లేని విద్యార్థులు టీవీలలో పాఠ్యంశాలు వినాలని ప్రధానోపాధ్యాయులు పురందాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ శాఖ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్,వార్డ్ సభ్యులు ప్రాథమిక పాఠశాల చైర్మన్ గౌస్,వార్డ్ సభ్యులు బెస్త లక్ష్మణ్,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సనత్ నగర్ బస్టాండ్ దుస్థితి



అమీర్ పేట జోన్(ప్రజాపాలన ప్రతినిధి) : కరోనా కాలమో లేక ఆర్ టి సి దీన పరిస్థితో తెలియదు కానీ ఆర్ టి సి బస్టాండ్ లు దీన పరిస్థితి లో ఉన్నాయనడానికి సనత్ నగర్ బస్టాండ్ సాక్ష్యంగా నిలుస్తుంది.ఈ బస్టాండ్ ను పట్టించుకున్న వారే కరువవడంతో ఇది కుక్కలకు నిలయంగా మారింది. కాలేజ్ లు మూతపడడం తో విద్యార్థులు లేక బస్ పాస్ కౌంటర్ లు వెలవెలబోతున్నాయి.బస్టాండ్ ల దీనపరిస్థితికి ఈ చిత్రం ఒక తార్కాణం.

## ప్రభుత్వ పాఠశాలలకు నిఘంటువులు పంపిణీ

**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



వికారాబాద్ 23 జూలై ప్రజాపాలన బ్యూరో : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న లక్ష మంది విద్యార్థులకు నిఘంటువులను పంపిణీ చేయనున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక, ఐటి శాఖ మంత్రి కె. తారక రామారావు జన్మదినం సందర్భంగా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు డిక్షనరీలను అందజేయనున్నారు. కొడంగల్ నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని మంత్రి శనివారం లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇతర నియోజకవర్గాల్లో స్థానిక శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు విద్యార్థులకు డిక్షనరీలను అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రస్తుతం కరోనా నేపథ్యంలో భౌతిక తరగతులు నిర్వహించడం లేనందున ఎంపిక చేసిన పాఠశాలల్లోనే శనివారం పంపిణీ చేస్తున్నామని, ఇతర పాఠశాలల విద్యార్థులకు సంబంధించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేస్తామని మంత్రి తెలిపారు. అదే విధంగా ముక్కోటి వృక్షార్చన పేరిట రంగారెడ్డి జిల్లాలో ఒక సారి. లక్షలాది మొక్కలు నాటి సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న పురపాలక, ఐటి శాఖ మంత్రి కె. తారక రామారావుకు జన్మదినం సందర్భంగా మంచి ఆరోగ్యం మరియు దీర్ఘాయుష్షు కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## 10వ డివిజన్ ఇంద్ర నగర్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన విద్యాశాఖ మంత్రి



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : ప్రతి ఇంటికి మంచినీళ్లు, ప్రతి వీధినీ డెవలప్మెంట్ గా చేసే బాధ్యతగా భావించిలాని మంత్రి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుర్మల గూడ 10వ డివిజన్ కార్పొరేటర్ బొద్ర మోనీ రోహిణి రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలోనీ ఇందిరా నగర్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు శుక్రవారం నాడు శంకుస్థాపనాకు కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, ప్రజా ప్రతినిధులు లతోపాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... కొత్తగా ఏర్పడిన కాలనీల్లో రోడ్డు లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు దశల వారీగా అభివృద్ధి జరుగుతుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, డీ.ఇ అశోక్ రెడ్డి, ఏ.ఇ బిక్కు నాయక్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, కార్పొరేషన్ అధికారులు, కార్పొరేటర్, మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహా రెడ్డి, బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ తెరాస అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, కార్పొరేటర్లు ఏనుగు రామ్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, జగన్మోహన్ రెడ్డి, సొసైటీ ది బ్యాంక్ చైర్మన్ మర్రి నరసింహారెడ్డి, ప్రజా ప్రతినిధులు, తదితరులు, కాలనీవాసులు తదితరులు, పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన సెకండ్ హోమ్ రెస్టారెంట్ ను ప్రారంభించిన మంత్రి



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, మున్సిపల్ ఆఫీసు ఎదురుగా కో ఆప్షన్ సభ్యులు సమైక్య జ్యోతి అశోక్ నూతనంగా నిర్మించిన సెకండ్ హోమ్ రెస్టారెంట్ ను శుక్రవారం ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాతా నర్సింహ రెడ్డి, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని అమీర్ పేట్ వంద పడకల ప్రభుత్వాసుపత్రి




అమీర్ పేట్(ప్రజాపాలన ప్రతినిధి) : హైదరాబాద్ కు ఒక్క గాంధీ ఆసుపత్రి చాలదు మరో నాలుగు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మించబోతున్నాం ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ పలు సందర్భాలలో చెపుతున్న మాట,కానీ ఇదే హైదరాబాద్ లో భవన నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోని ప్రభుత్వ ఆసుపత్రి ఒకటి ఉండడం గమనార్హం. అమీర్ పేట్ పాత పోలీస్ స్టేషన్ ముందున్న ప్రభుత్వ ఆసుపత్రికి ఎప్పుడూ జనాల తాకిడి ఎక్కువగా ఉండడంతో మంత్రి తలసాని చొరవతో పక్కనే వంద పడకల ఆసుపత్రిని నిర్మించారు. అయితే ఈ ఆసుపత్రి నిర్మాణం ప్రారంభించిన తరువాత నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం ప్రారంభించి అది పూర్తయి ప్రారంభోత్సవం జరుపుకున్నా, నిర్మాణం పూర్తి చేసుకున్న ప్రభుత్వాసుపత్రి ప్రారంభం కాకపోవడం గమనార్హం. శుభఘడియలు లేవనుకుంటున్నారో లేక అవరోధాలు ఏంటో తెలియదు కానీ కరోనా కాలంలో కూడా ఈ ఆసుపత్రి ఆరంభం కాకపోవడం పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు ప్రజానీకం. కనీసం మూడవ వేవ్ ప్రారంభం కాక ముందైనా ఈ వంద పడకల ప్రభుత్వాసుపత్రి ప్రారంభానికి నోచుకుంటుందేమో చూడాల్సిందే.

## వర్షానికి దెబ్బతిన్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే



మెట్ పల్లి, జూలై 23 (ప్రజాపాలన ప్రతినిధి): గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దెబ్బతినగా శుక్రవారం జగిత్యాల జడ్పి చైర్ పర్సన్ దావ వసంతసురేష్, మరియు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లు పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలతో పాటు పీర్ల మసీదు కూలిపోవడంతో వాటిని వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దెబ్బతిన్న ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి జడ్పి నిధులు రూ. 12 లక్షలు, పీర్ల మసీదు కోసం రూ. 5 లక్షల నిధులను త్వరలో మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చూస్తామన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ యే మా మార్గం సేవ యే మా లక్ష్యం




మధిర ప్రజా పాలన ప్రతినిధి :పశుర కంపెనీ అధినేత శ్రీ పబ్బతి రవి కుమార్ చేత సంచులు పంపిణీ ఈరోజు మధిర సేవా సమితి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ప్లాస్టిక్ రహిత వాడకాన్ని నిషేధిస్తూ" పర్యావరణ రక్షించడంలో భాగంగా మధిర పట్టణ మెయిన్ రోడ్డు నందు ప్లాస్టిక్ రహిత సంచులను పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించినవారు "పశూర కంపెనీ అధినేత,సేవయే పరమావధిగా భావించేమన పబ్బతి రవి కుమార్ మరియు పెద్దలు రంగా హనుమంతరావు , దేశెట్టి రంగా చేతుల మీదుగా అతి నిరుపేద కుటుంబాలకు సంచులు అందజేసినారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ పేదలకు సహాయపడటం లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపినారు ఈ కార్యక్రమం నిర్వాహకులకు అభినందనలు ఈ కార్యక్రమంలో మదిర సేవ సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు వారి ఆధ్వర్యంలో మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు, చారు గుండ్ల నరసింహమూర్తి, యర్రా లక్ష్మణ్, షేక్ జహంగీర్ ,కోమటి సుధాకర్, బసవరాజు వాసుదేవరావు, దూపుకుంట్ల లక్ష్మీనారాయణ, దాచేపల్లి రాము, కోన జగదీష్, కంభంపాటి సర్వేశ్వరరావు, చల్లా సుధాకర్, దోసపాటి సోమేశ్వర రావు గార్లు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతం మిథిలా నగర్ ను సందర్శించిన మంత్రి



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన: మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉన్నటువంటి పలు కాలనీల్లో శుక్రవారంనాడు స్థానిక ప్రజా ప్రతినిధులు తో పాటు కలిసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు.భారీ వర్షాల కారణంగా మంత్రాలయ చెరువు నిండుకుండ గా మారిన సందర్భంగా మిథిల నగర్ కాలనీలో రెడ్డి బ్యాటరీ వద్దా ప్రవహిస్తున్న వర్ధా నీటినీ శాశ్వత పరిష్కారం కోసం టిఆర్ఎస్ పార్టీ అడుగులు వేయాలని మంత్రి అన్నారు. మున్సిపల్ డి ఈ, ఏ ఈ ల తోఈ విషయాన్ని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మీర్ పేట్ ఇన్స్పెక్టర్ సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ ఐ మారయ్య, సిద్దల లవణ్య, అర్కల భోపాల్ రెడ్డి, కిషోర్, ప్రవీణ్, అభిమానులు టిఆర్ఎస్ కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కాన్వాయ్ కు ముందస్తుగా బీజేవైఎం కార్యకర్తల అరెస్ట్



బాలాపూర్ : (ప్రతినిధి) ప్రజాపాలన : రెండు లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడుతున్నారని, బడంగ్ పేట్ కార్పొరేషన్ లోని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి కాన్వాయ్ కు అడ్డుపడుతున్న బి జె వై ఎం కార్యకర్తలను అరెస్టు చేశారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం ప్రెసిడెంట్ రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యా శాఖా మంత్రి సభితా ఇంద్రారెడ్డి గారి కాన్వాయ్ ను అడ్డుకోవాలని తలపెట్టిన యువమోర్చా కార్యకర్తలను మీర్ పేట్,ఆదిబట్ల,బాలాపూర్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేసి మీర్ పేట్ ఠాణా కు తరలించడం జరిగిందిని పోలీసులు చెప్పారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షుడు బీ ముఖేష్. బి ఎం సి బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సి. హెచ్ అనిల్ గౌడ్, ఉపాధ్యక్షులు అరవింద్ కుమార్,హరికృష్ణ రెడ్డి, విజయ్ కుమార్ రాజ్,కార్యదర్శి భరత్, కార్యవర్గ సభ్యులు నవీన్ యాదవ్, చిత్రం హరీష్, స్పోర్ట్ సెల్ కన్వీనర్ సోను యాదవ్, అన్ ఎంప్లాయిమెంట్ కన్వీనర్ భరత్, సృజన్,భాను, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలపై అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ జి. రవి

వెల్గటూర్,జూలై 23 (ప్రజా పాలన ప్రతినిధి) : జిల్లాలో వర్షపాతం వలన లోతట్టు ప్రాంతాల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రవి అధికారులను ఆదేశించారు. వెల్గటూర్ మండలం గోదావరి నది పరివాహక ప్రాంతాం కొటిలింగాలలో పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలను జారిచేశారు. గోదావరి పూజ కార్యక్రమంలో పాల్గోన్నారు. జిల్లాలో గడిచిన 48 గంటలో జిల్లావెత్తం నగటున 140 యం.యం వర్షపాతం నవోదైనదని, వర్షలతో ఎస్.ఆర్.ఎస్.పి., కడేం ప్రాజేక్టులు నిండడం, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీరాంసాగర్ ఇన్ ఫ్లో పెరగడంతో దాదాపు 7.90 లక్షల క్యూసెక్ల నీటిని దిగువకు విడుదల చేయడంతో, జిల్లాలోని 6 నదివరివాహన మండలాల అధికారులను, ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేసి ఎటువంటి సంఘటనలు జరుగకుండా ముందుస్తు చర్యలకు ఆదేశాలను జారిచేయడం జరిగిందని పేర్కోన్నారు. గురువారం పడిన వర్షాల వలన జిల్లాలో ఎక్కడ కూడా ఎటువంటి ప్రాణనష్టం జరగనప్పటికి, కొన్ని చోట్ల ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లుగా గుర్తించడం జరిగిందని, వాటి వివరాలను అధికారుల ద్వారా నివేదికలను తెప్పించడం జరుగుతుందని, లోతట్టు ప్రాంతాలలో నీటి ఉదృతి పెరిగిపోవడంతో నీటమునిగిన బ్రిడ్జిలు, రోడ్డు మార్గాలను మూసివేసి అ ప్రాతాలలో ఎవరు కూడా ప్రయాణం చేయడం, చేపల వేటకు వెళ్లడం వంటివి చేయకుండా అధికారులను, ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేసి బారికేడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కోన్నారు. నేడు వర్షాలు నిలిచిపోయి కొంతమేర ఉరట లభించినప్పటికి,ఎగువ ప్రాంతాలలో వర్షాలు, వరదల వలన నీటిని విడుదల చేస్తే, ఎటువంటి నష్టం వాటిల్లకుండా ముందుస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలను సురక్షిత ప్రాతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, యం.పి.డి.ఓ మరియ పోలీసులను ఆదేశించారు. అంతకుముందు నేరెళ్ల వద్ద రోడ్డు నీటమునగడంతో ఎర్పడిన ఇబ్బందులు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జగిత్యాల ఆర్డిఓ శ్రీమతి మాదురి,వెల్గటూర్ తహసీల్దార్ రాజేందర్, ఎం.పీ.డీ.వో సంజీవరావు, ఎస్.ఐ శంకర్ నాయక్, ఇతర అధికారలు, ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.



## డాక్టర్ రవికిశోర్ చిరస్మరణీయులు



మధిర ప్రజా పాలన ప్రతినిధి :వారి భౌతిక ఖాయాన్ని దర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతావ సానుభూతిని తెలియజేసిన మధిర సీనియర్ వైద్యులు ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం మధిర పట్టణ టీడీపీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మైనీడి జగన్మోహన్ రావు తదితరులు తదుపరి డాక్టర్ రామనాధం మాట్లాడుతూ డాక్టర్ కిషోర్ గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడుమరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ కలెక్టర్ శ్రీ అరవింద్ కుమార్ గార్ల చేతుల మీదగా వారు భద్రాచలం కూటూరు గిరిజన ప్రాంతాల్లో మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న 2003లోకుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ చేసినందుకు బెస్ట్ అవార్డ్ లు రెండుసార్లు గ్రహించారని, అలానే మధిర ప్రభుత్వ హాస్పిటల్లో మెడికల్ ఆఫీసర్ గా 15 సంవత్సరములు2006నుండి 2019 వరకువైద్య సేవలు అందించారని, రోగులకు అందుబాటులో ఉండి సేవాలందించి కీర్తిని గడించారని కొనియాడారు ప్రభుత్వ పెద్దల ఉన్నత అధికారుల ప్రజల ప్రశంశలు పొందారని గుర్తు చేశారు

## గొల్ల కురుమలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలి :భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : గ్రామీణ ప్రాంతాల్లో నివసించే గొల్లకుర్మలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో ఆదుకోవాలని రంగారెడ్డి జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు, గురువారం ఆయన మాట్లాడుతూ గతంలో కొన్ని పార్టీలు యాదవుల హక్కులను కాలరాస్తున్నారని ప్రస్తుతం యాదవ హక్కులను ఆదుకోవడానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గొల్ల కురుమలను ఆదుకోవాలని కోరారు, గొర్రెలు, కోసం లబ్ధిదారులు బ్యాంకులలో డిపాజిట్లు చేశారని, డిపాజిట్ చేసిన వారందరికీ రెండో విడత గొర్రెల పంపిణి అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి గొల్ల కురుమలను ఆదుకోవాల్సిన బాధ్యత చాలా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గొల్ల కురుమల కోసం తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిధులు మంజూరు చేసి గొల్ల కురుమలు అభివృద్ధికి కోసం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా వికారాబాద్ జిల్లా, తాండూర్ పరిసర ప్రాంతాలలో గొర్రెలు మేకలు, కోసం వర్షాకాలంలో గొర్రెలు మేకలకు వ్యాధులకు గురి అవుతున్నాయని, వ్యాధి బారినపడి గొర్రెలు మేకలు చాలా చనిపోతున్నాయి కావునా టీకా మందులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించి గొల్ల కురుమలను వర్షాకాలంలో వ్యాధులకు గురై చనిపోతున్న గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. గొల్ల కురుమల అభివృద్ధి కోసం కృషి చేసినటువంటి పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్ జిల్లా యాదవ్ బంధుమిత్రులు తరపున ధన్యవాదాలు తెలియజేశారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు


| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోద మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోద మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎస్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## ముంపుకు గురికాకుండా హిందు స్మశాన వాటికను కాపాడండి.చెక్ డ్యామ్ పనులు వల్ల స్మశాన వాటిక అభివృద్ధికి ఆటంకం



మధిర ప్రజాపాలన ప్రతి నిధి 23వ తేదీ మున్సిపాలిటీ పూర్వికుల స్మశాన జ్ఞాపకాలను వరద వృద్ధితి నుండి కాపాడండి. ఇరువైపులా కరకట్ట నిర్మాణం జరగాలి.దేవాదాయ భూమి హద్దులను కాపాడండి.హిందు స్మశాన వాటికను పరిశీలించిన బిజెపి నాయకు ముందస్తుగా ప్రణాళికలు లేక హిందూ స్మశాన వాటిక మూలాలు కు భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉన్నది. చెక్ డ్యామ్ నిర్మాణానికి ముందే వరద ముంపుకు కోతకు గురికాకుండ నిర్మాణపనులు చేపట్టాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే వరద ముంపుకు మూలాలు కోల్పోయి తీవ్రంగా నష్టం జరుగుతున్నది అని అన్నారు. చిన్న కాశీగా పిలవబడే చారిత్రత్మకమైన హిందు స్మశానవాటిక మరియు దేవాదాయ పరిసర ప్రాంతాలను తక్షణమే పర్యవేక్షణ చేసి కాపాడాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది. గ్రౌండ్ వాటర్ అవసరానికి తుతూ మంత్రాంగ నిర్మాణం చేపడితే రాబోయే రోజులలో తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని అన్నారు.కోతకు గురైతే స్మశాన వాటిక మొత్తం భవిష్యత్ లో ఇరులా తలపిస్తూ చూడాల్సి వొస్తుందది అని అన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు వెంటనే పర్యవేక్షించి నష్టం వాటిల్లాకుండ చూడాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నది.పరిశీలించినవారిలో టౌన్ అధ్యక్షులు పాపట్ల రమేష్,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావు, సీనియర్ బిజెపి నాయకులు రామిశెట్టి నాగేశ్వరావు,సీనియర్ నాయకులు దోసపాటి వెంకట సోమేశ్వరావు,యువమోర్చ జిల్లా కార్యదర్శి కాసిన నాగభూషణం, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, కోనా నరసింహారావు,తదితరులు పరిశీలన చేశారు.

## ముక్కోటి వృక్షార్చనలో అందరూ భాగస్వాములు కావాలి



మధిర ప్రజా పాలన ప్రతినిధి 23వ తేదీ మున్సిపాలిటీ రాష్ట్ర మంత్రి కేటీఆర్ గారి వ్ ) ట్టి న రో జు సందర్భంగా ఒక గంటలో మూడు కోట్ల మొక్కలు నాటే ముక్కోటి వృక్షార్చనను విజయవంతం చేయాలి శనివారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి వర్యులు కే.తారకరామారావు జన్మదినం పురస్కరించుకొని గ్రీన్ ఇండియా వ్యవస్థాపకులు ఎంపీ సంతోష్ కుమార్ చేపట్టిన ముక్కోటి వృక్ష అర్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల,టౌన్ అధ్యక్ష,కార్యదర్శులు నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో తెలిపారు. ముక్కోటి వృక్షచర్చ నలో భాగంగా మండల,పట్టణ పరిధిలో 50000 మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు మండల పరిధిలో ప్రతి గ్రామంలో సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ నాయకులు 1500 నుండి 2000 మొక్కలు , పట్టణ పరిధిలో అన్ని వార్డుల్లో 1000 నుండి 1500 మొక్కలు ఆయా వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ చైర్ పర్సన్తో కలిసి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. రేపు ఉదయం 10 గంటలకు దెందుకూరు గ్రామంలో, 10 గంటల 30 నిమిషాలకు మధిర పట్టణంలో, 10 గంటల 45 నిమిషాలకు మాటూరు గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఒక టిఆర్ఎస్ కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు, పట్టణ బాధ్యులు కనుమూరు వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మొండెం లలిత,మార్కెట్ కమిటీ చైర్మన్ చితరి నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు,రైతు బంధు మండల కన్వీనర్ చావా వేణు, కౌన్సిలర్ యన్ అప్పారావు, జీవి రెడ్డి, మొండెం వెంకయ్య పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు - నివారణ చర్యలపై కరపత్రం విడుదల

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : వ్యాధి చికిత్స కన్నా వ్యాధి నివారణ మిన్న అని టిమ్స్ డైరెక్టర్ డాక్టర్ విమలా థామస్ అన్నారు. శుక్రవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వర్షాకాలంలో వచ్చే వ్యాధులు – నివారణ చర్యలపై అవగాహన కరపత్రాన్నీ డాక్టర్ విమలా థామస్ వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిసారం , డెంగీ , మలేరియా , మెదడు వాపు వ్యాధి లాంటి వ్యాధులు ఈ వర్షాకాలంలో రావటానికి అవకాశాలు ఉన్నవి కావున ప్రతిఒక్కరూ కూడా తగు జాగ్రతలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. మానవుడికి వ్యాధి రావటానికి మూడు ప్రధాన కారణాలని అవి మనం తినే ఆహారం , త్రాగేనీరు , వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత వలన వీటిపై శ్రద్ధ వహించినచో వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చు అనిఅన్నారు. ఈ కరోనా సమయంలో ముక్కు , నోటిని మూసే విధంగా మాస్కను తప్పక ధరించాలి. బయటికి వెళ్ళినప్పుడు భౌతికదూరం పాటించాలి. బయటికి వెళ్ళివచ్చిన తరువాత చేతులను సబ్బుతో లేదా శానిటైజర్ తో శుభ్రపరచుకోవాలి అన్నారు. ప్రతిఒక్కరూ ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా కోవిడ్ 19 వ్యాక్సిన్ తప్పకుండా తీసుకోవాలి అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కావున రోగనిరోధక శక్తిని పెంపొందించే కషాయాలు , తజాపండ్లను, పౌష్టిక ఆహారం తీసుకోవాలి అన్నారు. ప్రతినిత్యం వ్యాయామం చేయాలని తెలిపారు. కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకొని ప్రతినిత్యం వీటిని ఆచరించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నిండు జీవితాన్ని గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిమ్స్ సూపరడెంట్ డాక్టర్ ఇషాన్ అహ్మద్ ఖాన్ , కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణిసాంబశివరావు , చీదర్ల వెంకటేశ్వరరావు , పాలం శ్రీను , సాయిరంగా కన్స్ట్రక్షన్ ప్రతినిధి కె రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా వెలిమినేటి సురేష్

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన వెలిమినేటి సురేష్ ని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివీ శ్రీనివాస్ తెలిపారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల కు సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి లకు, నాయకులకు మరియు యువకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని పిలుపునిచ్చిన వెంకటేశం గౌడ్



జిన్నారం, జులై 23, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర ఐటి మరియు పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ నేతృత్వంలో చేపట్టే ముక్కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఒకే రోజు ఒకే గంటలో మూడు కోట్ల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటాలనే సంకల్పంతో శుక్రవారం నాడు టీఆర్ఎస్ జిల్లా యువత అధ్యక్షుడు వెంకటేశం గౌడ్ స్థానిక నాయకులతో కలిసి మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు మూడు మొక్కలను ఉదయం 10.00 గంటల నుండి 11.00 గంటల వరకు నాటాలని వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. అలాగే కేటీఆర్ జన్మదిన సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ప్రణాళికలు చేశాం అని ఒకే రోజు–ఒకే గంటలో మొక్కలు నాటే కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొనాలని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజీవ,వార్డు సభ్యులు శ్రీధర్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి నాయకులు మోహన్,బ్రహ్మేందర్ గౌడ్,నర్సింగ్ రావు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 7వ డివిజన్ లో 20 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసిన మంత్రి



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : అంచెలంచెలుగా అభివృద్ధి పనులు పూర్తవుతాయని, ఇచ్చిన వ ా ట న ు నిలబెట్టుకోవలిని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిగుర్రంగూడా గ్రామం 7వ డివిజన్ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఆదిత్యనగర్ కాలనీలలో 20 లక్షల వ్యయంతో కార్పొరేషన్ అధికారులు, మేయర్, ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... ప్రభుత్వ స్థలాలు ఎవరు కబ్జా చేయకుండా వివిధ కాలనీల్లో పార్కులు, నర్సరీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి కాలనీలో అంచెలంచెలుగా అభివృద్ధి పనులు పూర్తవుతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత నరసింహా రెడ్డి 6వ డివిజన్ కార్పొరేటర్ దడిగ శంకర్, కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి,%ఇ.జు%అశోక్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?



- బి ఎస్ రాములు

సెల్: 8331966987

(పదిహేడవ భాగం)

పరోక్ష జ్ఞానం అంటే సమజాం సాధించిన జ్ఞానం యొక్క సంచయం, పెట్టుబడి. గత జ్ఞాన సంచయ రూపమైన పెట్టుబడికి నూతన శ్రమశక్తి, ఆచరణ జోడించి కృషి చేసినప్పుడు అదనపు జ్ఞానం పుట్టలేదంటే పెట్టుబడి, శ్రమశక్తి, అదనపు విలువ అనే మార్క్స్ ప్రతిపాదించిన మౌలిక పరిశోధనే తప్పు అని చెప్పవలసి ఉంటుంది. భౌతిక శ్రమశక్తి, మేథో శ్రమశక్తి రెండూ భౌతిక శ్రమ శక్తిలో భాగమే. అందువల్ల మార్క్సిజం సాధించి రాసిపోసిన సమాజ ప్రకృతి చలన సూత్రాల జ్ఞాన పెట్టుబడి సంచయంతో భౌతిక మేథో శ్రమశక్తి ఉపయోగించి ఆచరణ ప్రత్యక్ష జ్ఞానం సాగిస్తున్నప్పుడు అదనపు విలువగా అదనపు జ్ఞానం నిరంతరం పుడుతూ ఉండాలి. అప్పుడే కార్మికుడి శ్రమశక్తి అదనపు విలువను సృష్టించడంలో మౌలికమైనది అని నిర్ధారణ అవుతుంది.

మార్క్సిజం అనేది జ్ఞానపరంగా ఒక పెట్టుబడి. దానిపై తమ శ్రమశక్తితో, ఆచరణతో కృషి చేస్తున్నప్పుడు ఆ శ్రమశక్తి నుండి అదనపు విలువగా అదనపు జ్ఞానం, నూతన జ్ఞానం కలుగుతుంది. అది తిరిగి పెట్టుబడికి తన వంతు చేర్పును అందిస్తూ ఉండాలి. చాలా మంది వర్గం అనే పదాన్ని విరివిగా వాడుతుంటారు. వర్గాలు, వర్గ దృక్పథం, పీడిత వర్గాలు, దోపిడి వర్గాలు, కార్మికవర్గం, పెట్టుబడిదారీ వర్గం, భూస్వామ్య వర్గం అని వర్గం అనే పదాన్ని జోడించి మాట్లాడుతుంటారు. రాస్తుంటారు. వర్గం అనే పదానికి మాత్రమే పరిమితమయ్యే వారు మార్క్సిజం ఎక్కాలు వల్లెవేయడం వంటిది. ఇది మార్క్సిజం ప్రకారం తప్పు, ఇది మార్క్సిజం ప్రకారం రైటు అని మాట్లాడే వాళ్ళు మార్క్సిస్టులు కారు. ఇది ఎక్కాలను వల్లె వేయడమే. ఈ మాటను ఏంగెల్స్ స్వయంగా నొక్కి చెప్పాడు.మార్క్స్, ఎంగెల్స్‌లు మహోన్నత మానవులు. దోపిడీ పీడనలు లేని విధంగా ప్రపంచం సోషలిస్టు సమాజంగా ఎదగాలని కోరుకున్నారు. అత్యున్నత ఆదర్శ భావాలతో కొనసాగారు. కార్యక్రమాల రూపకల్పనలో వ్యూహం, ఎత్తుగడల్లో ఎప్పటికప్పుడు కొన్ని ప్రతిపాదనలు చేశాడు. కొంతమంది వీటిని మాత్రమే ప్రధానంగా చేసుకొంటూ అసలైన మౌలిక ప్రతిపాదనలను అధ్యయనం చేయడంలేదు. మౌలిక ప్రతిపాదనలను సూత్రాలను, సిద్ధాంతాలను అనుసరించి అర్థం చేసుకోవడం అవసరం. మార్క్స్, ఎంగెల్స్‌లు తత్వశాస్త్రంలో కాంట్ హెగెల్, ఫ్యూర్‌బా వంటి జర్మన్ తత్వవేత్తలను పరిశీలించి తమకు అనుకూలమైనవి స్వీకరించారు.

**సబ్‌లేషన్ నెగేషన్:**

హెగెల్ నుంచి నెగేషన్ అనే దాన్ని తీసుకున్నారు. హెగెల్ రెండు అంశాలు చెప్పాడు. ఒకటి నెగేషన్, రెండు సబ్‌లేషన్. పాతది పోయి కొత్తది వస్తుంది అనేది నెగేషన్. ఇంతకు ముందే చెప్పినట్టు పాతదీ ఉంటుంది, కొత్తదీ ఉంటుంది అనేది సబ్‌లేషన్. ఈ రెండో అంశాన్ని మార్క్స్, ఎంగెల్స్‌లు స్వీకరించడాన్ని మరచిపోయారు. చెట్టూ ఉంటుంది, దాని విత్తనాలు మళ్లీ చెట్లుగా ఎదుగుతాయి. తాతలు, తండ్రులు, అమ్మమ్మలు, నానమ్మలు, కొడుకులు, కోడళ్ళు, అల్లుల్లు, మనుమలు, మనుమరాండ్లు ఉంటారు. నాలుగు తరాలు కలిసి జీవిస్తూ ఉంటారు. మానవ పరిణామంలో ప్రకృతి పరిణామంలో ఇలా నెగేషన్ కాకుండా, పాతది ఉంటూ కొత్తది పుడుతూ కొనసాగడం జరుగుతూ వస్తున్నది. కాలక్రమంలో చెట్టు ఎండిపోతుంది. మనుషులు మరణిస్తారు. వారి డిఎన్‌ఏ, వృక్షాల డిఎన్‌ఏ వారసుల రూపంలో, విత్తనాల రూపంలో కొనసాగుతూ ఉంటుంది. మార్క్స్, ఎంగెల్స్ నాటికి ఈ డిఎన్‌ఏ కొనసాగే విషయం కనుక్కోబడలేదు. వారు నెగేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. హెగెల్ చెప్పిన సబ్‌లేషన్ పాతదీ, కొత్తదీ రెండూ కొనసాగడం ఆదివాసీ సమాజాల నుంచి ఆధునిక సమాజాల దాకా ఏకకాలంలో కొనసాగడంలో గమనించవచ్చు. సమాజ నిర్మాణాన్ని వర్గాలుగా నిర్వచించారు మార్క్స్, ఎంగెల్స్‌లు. ఈకోణంలో అర్థశాస్త్రాన్ని క్యాపిటల్లో పునర్నిర్మించారు. చాలా బలంగా పునర్నిర్మిం చటంలో అతదాకా ఉన్న అర్థశాస్త్ర సూత్రాలను పరిశీలించి, విశ్లేషించారు.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## ఎన్ జి ఎఫ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం న్యూ జనరేషన్ ఆఫ్ బి కే పల్లి వ్యవస్థాపక అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు, జులై 23, ప్రజాపాలన ప్రతినిధి:మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఎన్ జి ఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడు తెలిపారు శుక్రవారం బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో రక్తదాన శిబిరాన్ని మా గ్రామ సర్పంచ్ చింతకుంట్ల యాకన్న ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుకునే బాధ్యత మనపై ఉందని అన్నారు రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో కార్యక్రమం నిర్వహించామని తెలిపారు ఈ కరోణ కష్టకాలంలో కొంతమందికి రక్తం లేక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు తలసేమియా వ్యాధిగ్రస్తులు చిన్నారులు అనేకమంది రక్తం సరైన టైంలో అందక ఎంతో మంది ప్రాణాల పోగొట్టుకుంటున్నారు అ ఆ క్రమంలో ఇలాంటి రక్తదాన శిబిరం ఉపయోగపడుతుందని తెలిపారు ప్రాణాలు కోల్పోకుండా ఉండడం కోసమే ఈ గ్రామంలో రెండవసారి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు ఇంతకుముందు 150 మంది రక్తదానం చేశామని ఇప్పుడు సుమారు 40 మంది 40 యూనిట్లు ఇచ్చామని అన్నారు ఎంజిఎఫ్ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు కాలంలో యువతకు అవేర్నెస్ ప్రోగ్రాం లు కల్పించి అవగాహన కల్పించామని అన్నారు.కాగా విద్యార్థులకు విద్యపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహించామని చలికాలంలో వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశామని అన్నారు ప్రాణాలను కాపాడండి రక్తాన్ని దానం చేయండి అంటూ పిలుపునివ్వడంతో ఈ గ్రామంలో ఎంతమంది స్వచ్ఛందంగా వచ్చి రక్తాన్ని ఇవ్వడం పట్ల చింతకుంట్ల యాకన్న ఆ సంస్థ సభ్యులు అభినందించారు సేవ చేయడం అదృష్టంగా భావించాలి అని అన్నారు అనంతరం జర్నలిస్టులకు ఈ వర్షాకాలం మరియు చలికాలం నుండి రక్షించుకోవడం కోసం ఒక్కొక్కరికి రైన్ కోట్స్ అందజేసినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం జి ఎఫ్ ప్రధాన కార్యదర్శి కాళ్ల మహిపాల్ రెడ్డి రక్తదాన శిబిరం కన్వీనర్లు రమేష్ అజీమ్ ఉమేష్ ప్రవీణ్ గ్రామ ఆర్.ఎం.పి డాక్టర్ మురళి సభ్యులు చందు యాకన్న రామ్మూర్తి అశోక్ యాకేష్ షరీఫ్ ప్రేమ్ కుమార్ శంకర్ ఉపాధ్యాయులు రంజాన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డినెన్సు ఫ్యాక్టరీల ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ నిరసన..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం, జులై 23,ప్రజా పాలన, ప్రతినిధి :యుద్ధ అవసరాలకు కావలసిన రక్షణ పరికరాల(సామాగ్రి) తయారీ ఫ్యాక్టరీలను ప్రైవేట్ పరం చేసి,ఆ ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న 80 వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయి, వీధిన పడటమే కాకుండా, అదునాతనమైన రక్షణ రంగాన్ని,ఆయుధ ఫ్యాక్టరీలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం దేశానికి ద్రోహం చేయడమేనని డిమాండ్ చెస్తూఈ రొజు బద్రాద్రికొత్తగూడెం కలెక్టరెట్ ముందు జేఏసీ అద్వర్యంలో దర్నా.ఘెమెరాండం ఇవ్వటం జరిగింది .అనంతరం ,ఐ ,టి, యు, సి ,జిల్లాప్రదాన కార్యదర్శిగుత్తల సత్యనరాయణ ,సి ,ఐ టి ,యు, జిల్లా అద్యక్షులు యం.వి అప్పరావు ,ఐ ,ఎఫ్ ,టి ,యు, జిల్లా ఉపాద్యక్షులు యన్ .సంజీవ్ , ఐ ,ఎన్ ,టి యు ,సి ,జిల్లా నాయకులు కాలం నాగభుషణం ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాద్యక్షులు అశోక్, హెచ్ ఎం ఎస్ ,జిల్లా నాయకులు రమణరావు.లిమాట్లాడుత్ను ఆర్డినెన్సు ఫ్యాక్టరీల ప్రైవేటీకరణ,అత్యవసర డిఫెన్స్ సర్వీసుల ఆర్డినెన్సు ను ఉపసంహరించు కోవాలని కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ,ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్డినెన్సు ఫ్యాక్టరీల కార్మికులకు కనీస ప్రజాస్వామిక స్వేచ్ఛ లేకుండా చేయడం కోసం తెచ్చిన అత్యవసర డిఫెన్స్ సర్వీసుల ఆర్డినెన్సు ను ముందుకు తేవడం అన్యాయం, అప్రజాస్వామికమని అన్నారు.పి.సతీష్ .గౌస్ .మళికార్జున్ .విరస్వామి.జి,శ్రీనివాస్ యం.శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ అరెగా రజిని శ్రీనివాసరావు లను అభినందించి కృతజ్ఞతలు చెప్పిన ప్రజలు



మధిర,జులై 23, ప్రజాపాలన ప్రతినిధి: రైల్వేఅండర్ బ్రిడ్జి దగ్గర్లో ఉన్న ప్రజలు నిన్న ఈ ప్రాంతమంతా అండర్ జిల్లా నుంచి వస్తున్న వాటర్ తో జలమయమై ఉన్నది ఈ పరిస్థితిని గమనించిన మా కౌన్సిలర్ వెంటనే స్పందించి అధికారులు పిలిపించి ఇక్కడ ఉన్న సమస్యను వెంటనే పరిస్థితి పరిష్కరించాలని అధికారుల ద్వారా సమస్యను సాల్వ్ చేయడం జరిగింది ఈ విధంగా ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మా కౌన్సిలర్ అరిగే రజిని శ్రీనివాసరావు ఈ ప్రాంత ప్రజలు మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు బత్తుల శ్రీనివాసరావు జాంగిర్ వనపర్తి కళావతి గుర్నాథం కె లక్ష్మీ శ్రీనివాస రావు అక్బర్ హోటల్ లెనిన్ గౌస్ ఆ వారి కుటుంబం గుంజి కమల జి వి ఆర్ వెంకటరత్నం సుబ్బమ్మ సీతయ్య గద్దం సత్యం వారి కుటుంబ సభ్యులు నాగయ్య మరియు ఆ ప్రాంత ప్రజలు కలిసి అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

# జర్నలిస్ట్ లపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం




హుజుర్ నగర్,జులై 23, ప్రజాపాలన ప్రతినిధి:హుజుర్ నగర్ లో జరిగిన రాజ్ న్యూస్ ఛానల్ పబ్లిక్ డిబేట్ కార్యక్రమాన్ని హుజుర్ నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి అనుచరులు అక్రమంగా ప్రవేశించి మీడియా ప్రతినిధులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(%ఖఔజీ 143),ఎజువీజీఖ% ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చెరుకూరి మహేందర్, మాట్లాడుతూమీడియా ప్రతినిధులపై దాడిని నిరసిస్తూ సాగర్ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడమే కాకుండా,దాడులు కూడా పెరిగాయని వారు ఆవేదన వ్యక్తం చేసారు.తెలంగాణ ఉద్యమ నిర్మాణములో ముఖ్య పాత్రను పోషించిన నాల్గొవ పిల్లర్ ను కులగొట్టాలని చుస్తే...తెలంగాణ సమాజమే కుప్ప కూలే ప్రమాదం ఉన్నదని అన్నారు....తెలంగాణలో మీడియా ప్రతినిధులు స్వేచ్ఛగా పనిచేసే వీలు లేదని, జర్నలిస్ట్ లపై ఇటీవల దాడులు విపరీతంగా పెరిగాయని,జర్నలిస్టుల పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండిపడ్డారు.ముఖ్యమంత్రి కెసిఆర్,కేటిఆర్ స్పందించి జర్నలిస్ట్ ల హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేసారు,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించిజర్నలిస్ట్ ల హక్కుల పరిరక్షణ కోసం కఠిన చట్టాలను రూపొందించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో %ఖఔజీ (ఎ%-143) జిల్లా తేముజ్ ప్రధాన కార్యదర్శి చెరుకూరి రాజు. జిల్లా కార్యదర్శి చెరుకూరి మహేందర్., తెంజు అధ్యక్షుడు పి.వెంకటేష్, ట్రెజరీ పి. సుదర్శన్, క్రాంతి కుమార్, రవీందర్, భార్గవ్, సందీప్,మల్లేష్,ఆంజీ, మహేందర్, వెంకటేష్, ప్రవీణ్ మల్లేష్, దశరథ భరత్,సురేష్, కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## అర్హత లేనిదే పిల్లలకు ఏం బోదిస్తారు:బీజేవైఎం

ముషీరాబాద్, జులై 23, ప్రజాపాలన ప్రతినిధి:గంగ పుత్ర కాలనీ లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు బీజేపీ, మరియు బీజేవైఎం విద్యార్థిని విద్యార్థులు కార్యకర్తలు, నాయకులూ స్కూల్ లో గల విద్యార్థిని విద్యార్థులకు గత రెండు స%శీ%త్సరాల స్కూల్ ఫీజులు, బకాయిలు తప్పని సరిగా కట్టవలెను అని విద్యార్థిని విద్యార్థులు తల్లి తండ్రిలకు పదే పదే ఫోన్ ద్వారావేధించడం జరుగుచున్నది, ఫీజులు అడగవద్దని ప్రభుత్వమే చెప్పింది కాబట్టి ఫీజులు అడగవద్దని అసలే కరోనా మహమ్మారి మూలంగా కొంత మంది పిల్లల తల్లి తండ్రి లను కూడా కోల్పోయినటువంటి పిల్లలు అనాథలై ఉన్నారు. కావున స్కూలు పిల్లల ఫీజులు పెంచకుండా గత కాలంలో ఉన్నటువంటి ఫీజులకు మాత్రమే తరగతులను ప్రమోట్ చేస్తూ పాఠశాల యాజమాన్యం పిల్లల తల్లి తండ్రి లకు ప్రజలకు సహకరించాలని కోరినారు. అదే విధంగా స్కూలు యాజమాన్యం వివిధ తరగతుల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు (స్కూల్ టీచర్స్) కు సరైన విద్య అర్హతలు %దీ. జుఎ, ఏజ,ాజు%, అంతే కాకుండా ఆన్లైన్ కోర్సెస్ కాబట్టి టీచర్స్ కు కంప్యూటర్ లో %ూ+ణజూ, జ,జ% ంం, బ్రౌసింగ్ లాంటి కంప్యూటర్ ఆన్లైన్ అనుభవం ఉండి తగిన అర్హతలతో ఆన్లైన్ కోర్సులు జరిపించాలని మరియు అసలు అర్హతలు లేనిది పిల్లలకు ఆన్లైన్లో ఎలా ఏమి బోధిస్తారు అని బీజేవైఎం ప్రశ్నించింది?. ముషీరాబాద్ డివిజన్ అధికార ప్రతినిధి శ్రీ సంతోష్ యాదవ్, శ్రీ బి. భార్గవ్. వైస్ ప్రెసిడెంట్, శ్రీ జి. రాహుల్, జెనరల్ సెక్రటరీ, రవి, నిఖిల్‌అబ్బు, నవీన్, అనిల్, కార్తిక్, అభిషేక్, స్కూల్ యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అధికారులు అందుబాటులో ఉండాలి**

**- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ 23 జూలై ప్రజాపాలన బ్యూరో :గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన చాలా ప్రాంతాలలో వాగులు నిండి కాలువలు పూర్తి మట్టంతో ప్రవహిస్తున్నాయని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలెవ్వరు చెరువుల దగ్గరకు, వాగుల వద్దకు వెళ్లకూడదని సూచించారు. ముఖ్యంగా ఈత రానివారు నీటిప్రవాహ ప్రాంతాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. రోడ్లపై నుండి ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులను దాటే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు. పురాతన (మట్టిగోడల) భవనాలలో నివాసం ఉండేవారు జాగ్రత్తగా ఉండాలని, ఇంటి గోడలు కూలి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్యుత్ ఇనుప స్తంభాలకు దూరంగా ఉండాలని చెప్పారు. వాటిని తాకితే కరెంట్ షాక్ కొట్టి ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మీ పిల్లలను చెరువులు లేదా వాగుల వద్దకు వెళ్ళకుండా చూసుకోవాలన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రాకూడదు అన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు చెట్ల కింద ఉండకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితిలో బయటికి వెళ్లాల్సి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వికారాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండ్డాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలి



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో కరోనా రెండవ వాక్సిన్ క్యాంపు నిర్వహించడం జరిగింది.గ్రామానికి వచ్చి ప్రజలకు సెకండ్ డోస్ వ్యాక్సిన్ సేవలు అందించిన సేవలను గుర్తించి గ్రామ సర్పంచ్ చేగూరి బిక్షపతి చేతుల మీదుగా ఎ ఎన్ యం డాక్టర్లను శాలువాతో అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వ్యాక్సిన్ పై ఎలాంటి భయాందోళనలు పెట్టుకోకుండా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి కోవిడ్ 19 వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు. కరోనా ని నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి భౌతిక దూరం పాటించి సబ్బుతో చేతులు ఎల్లప్పుడు శుభ్రంగా కడుక్కోవాలి,శుక్రవారం 170 మందికి కరోనా టీకా ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ ఎన్ శ్రీనివాస్,పి హెచ్ ఎన్ సత్యమ్మ,ఏఎన్ఎం ప్రఖ్యా,ఆశావర్కర్ బి వసంత,పంచాయతీ కార్యదర్శి సాయి కుమార్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్యకర్తలకు ఆర్థిక సాయం అందజేత



మధిర జులై 23 ప్రజాపాలన ప్రతినిది :పెనుబల్లిలో వైఎస్ షర్మిల నిర్వహించిన నిరుద్యోగ దీక్షకు హాజరై తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్యం పొందుతున్న నల్లమోతు శ్యాం కుమార్, గద్దల మోషే కుటుంబాలకు శుక్రవారం వైయస్సార్ తెలంగాణ పార్టీ ఉమ్మడి సమన్వయకర్త మద్దెల ప్రసాదరావు చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మధిర నియోజకవర్గం పరిధిలోని ఎర్రుపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు కార్యకర్తలు గాయపడినట్లు ఆయన తెలిపారు. విషయం తెలుసుకున్న వైయస్ షర్మిల తక్షణమే గాయపడిన కార్యకర్తలను కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని సూచించినట్లు ఆయన తెలిపారు. షర్మిల ఆదేశాల మేరకు గాయపడ్డ కార్యకర్తలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన తెలిపారు. కార్యకర్తలకు నిరంతరం అండగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.




# పెద్ద సినిమాలన్నింటికి ఈయనే



టాలీవుడ్ లో ప్రస్తుతం రూపొందుతున్న పెద్ద సినిమాలు అనగానే ఠక్కున వినిపించే పేర్లలో ఆర్ ఆర్ ఆర్ సినిమా తో పాటు రామ్ చరణ్ శంకర్ ఇంకా పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు ఇంకా కొన్ని సినిమాలున్నాయి. ఈ సినిమాల్లో ఎక్కువ శాతం సినిమాలకు సాయి మాధవ్ బుర్ర దర్శకత్వం వహిస్తున్నాడు.కొన్ని సినిమాలు షూటింగ్ ముగింపు దశకు చేరుకోగా కొన్ని షూటింగ్ ప్రారంభం కాబోతున్నాయి. మొత్తానికి టాలీవుడ్ లో ది మోస్ట్ వాంటెడ్ డైలాగ్ రైటర్ గా సాయి మాధవ్ నిలిచారు అనడంలో సందేహం లేదు. పెద్ద సినిమాలతో పాటు చిన్న సినిమాలకు కూడా ఈయన తన మాటలను అందిస్తున్నారు.ఇటీవలే తనకు జెంటిల్ మన్ సినిమా చూసిన సమయంలో శంకర్ గారితో ఒక్క ఫొటో తీసుకున్నా చాలు అనిపించింది. అంతటి గొప్ప దర్శకుడితో చరణ్ మూవీకి మాటలు రాబోతున్నందుకు చాలా సంతోషంగా ఉందంటూ ప్రకటించాడు. ఇదే సమయంలో ఆయన ఆర్ ఆర్ ఆర్ సినిమా గురించి కూడా పలు సందర్భాల్లో చెప్పుకొచ్చాడు.రాజమౌళి గారితో వర్క్ విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి. జక్కన్న కు ఏం కావాలో ముందే క్లారిటీ ఉంటుంది. అందుకే ఆయన తనకు కావాల్సిన విధంగా డైలాగ్ లు రాయించుకుంటాడు అంటూ రాజమౌళి గురించి చెప్పుకొచ్చాడు.ఇక తాజాగా హరి హర వీరమల్లు సినిమా గురించి సాయి మాధవ్ బుర్రా స్పందించాడు. క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా అద్భుతంగా ఉంటుంది అంటూ అభిప్రాయం వ్యక్తం చేశాడు. సినిమా షూటింగ్ పునః ప్రారంభించేందుకు క్రిష్ ఏర్పాట్లు చేస్తున్నాడు. సినిమా ను పవన్ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ సినిమాగా రూపొందిస్తున్నారు. ఈ సినిమా లో పవన్ కళ్యాణ్ గజ దొంగ పాత్రలో కనిపించబోతున్నాడట. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలోని డైలాగ్ లు సాయి మాధవ్ అందిస్తున్న కారణంగా అద్భుతంగా ఉంటాయనే నమ్మకంను అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి పలు పెద్ద సినిమాలకు ఈయనే డైలాగ్స్ ను రాస్తున్న నేపథ్యంలో టాలీవుడ్ లో ఎక్కడ చూసినా కూడా ఈయన పేరే వినిపిస్తుంది.

# పరశురామ్ చేతుల మీదుగా విడుదలైన 'బతుకు బస్టాండ్' ట్రైలర్..!




అల్లు అర్జున్ మేనమామ కొడుకు విరాన్ ముత్తంశెట్టి హీరోగా ఇంట్రడ్యూస్ అవుతున్న చిత్రం "బతుకు బస్టాండ్". ఐఎన్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నిఖిత అరోరా - శృతి శెట్టి - జెన్నిఫర్ వీ ా రో ం ు ు న ్ల గా నటిస్తున్నారు. బ్రెజిలియన్ మోడల్ జెన్నీఫర్ పిక్కినాటో స్పెషల్ సాంగ్ లో కనిపించనుంది. చక్రధర్ రెడ్డి సమర్పణలో ఇలవల ఫిలిమ్స్ బ్యానర్ పై ఐ.కవితా రెడ్డి - కె.మాధవి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా టైటిల్ ఎనౌన్స్ చేసినప్పటి నుంచి అటు సాధరణ ప్రేక్షకులతో పాటు ఇటు ఇండస్ట్రీ సర్కిల్స్ లో ఈ చిత్రంపై ఆసక్తి పెరుగుతూ వచ్చింది. అలానే ఈ సినిమాకు సంబంధించిన పబ్లిసిటీ కంటెంట్ కు కూడా సోషల్ మీడియాలో అనూహ్య స్పందన లభించింది."బతుకు బస్టాండ్" ఫస్ట్ లుక్ - గ్లిమ్స్ తో పాటుగా ఇటీవలే విడుదలైన రెండు పాటలలు యూట్యూబ్ లో విశేషాదరణ దక్కించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా ట్రైలర్ ను 'సర్కారు వారి పాట' దర్శకుడు పరాశురామ్ పెట్లా లాంచ్ చేసి చిత్ర బృందానికి విషెస్ అందించారు. బస్టాండ్ లో కూర్చొని విరాన్ పెద్దగా అవడంతో ఈ ట్రైలర్ ప్రారంభమైంది. విరాన్ తన తొలి సినిమాతోనే తనలోని రొమాంటిక్ అండ్ మాస్ యాంగిల్ ని కూడా బయటపెడుతున్నాడు. హీరో ఎవరి కోసమో వెతకడం.. ఈ క్రమంలో విలన్స్ తో పోరాడటం వంటి సన్నివేశాలతో ఈ ట్రైలర్ ఇంట్రెస్టింగ్ గా సస్పెన్స్ గా సాగింది.'మౌనంగా ఉన్నానని ముని అనుకుంటున్నవేమో.. నాలో ఒక విశ్వామిత్రుడు కూడా ఉండి ఉండొచ్చు' అని విరాన్ చెబుతున్నాడు. చివర్లో నా చావుకు కారణం మా అమ్మానాన్నలు అని హీరో సూసైడ్ లెటర్ రాస్తుండటంతో అసలు ఈ సినిమా కథ ఎంటనే ఆసక్తి కలుగుతుంది. దీనికి మ్యూజిక్ డైరెక్టర్ మహవీర్ అందించిన నేపథ్య సంగీతం.. వాస్ కమల్ సినిమాటోగ్రఫీ బాగున్నాయి. ఈ సినిమాలో ఎవరి బతుకు బస్టాండ్ అయిందనేది తెలియాలంటే సినిమా రిలీజ్ అయ్యే వరకు ఆగాల్సిందే.ఈ సినిమా ట్రైలర్ కు సోషల్ మీడియాతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోందని చిత్ర దర్శకుడు ఐ.ఎన్. రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. కంటెంట్ తో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి ఆడియెన్స్ కి ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే విధంగా ఈ చిత్రాన్ని రూపొందించినట్లుగా నిర్మాతలు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ పూర్తి చేశామని.. త్వరలోనే విడుదల చేయడానికి సన్నాహాలు చేశామని చిత్ర నిర్మాతలు తెలిపారు. అల్లు ఫ్యామిలీ అండతో ఇండస్ట్రీలోకి వస్తున్న విరాన్ కు 'బతుకు బస్టాండ్' సినిమా ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

## నాగశౌర్య లక్ష్య చిత్రం పై ప్రతి శుక్రవారం అప్డేట్!

ధీరేంద్ర సంతోష జాగర్లమూడి దర్శకత్వం లో నాగ శౌర్య, కేతిక శర్మ లు హీరో హీరోయిన్ లుగా నటిస్తున్న తాజా చిత్రం లక్ష్య. ఈ చిత్రం లో జగపతి బాబు, సచిన్ ఖేడ్కర్, తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ చిత్రం పురాతన విలువిద్య ఆధారంగా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. స్పోర్ట్స్ డ్రామా గా తెరకెక్కుతున్న ఈ చిత్రం వినోదాత్మకంగా, ఉత్సాహం గా ఉంటుంది అని చిత్ర యూనిట్ హామీ ఇచ్చింది.అయితే ఈ చిత్రం షూటింగ్ పూర్తి అయ్యే దశలో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాక పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. అయితే చిత్ర యూనిట్ ఇందుకు సంబంధించిన ప్రమోషన్స్ ను ప్రతి శుక్రవారం నాడు విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. చ%శ్రీఖఎంప్త్రఖంటతీఅఖఎ% హ్యాశ్ ట్యాగ్ ద్వారా ఇందుకు సంబంధించిన అప్డేట్స్ ను ప్రతి శుక్రవారం ఇవ్వనుంది చిత్ర యూనిట్. ఈ చిత్రాన్ని సోనాలి నారాంగ్ సమర్పణ లో నారాయణ దాస్ కే నారంగ్, పుస్కురు రామ్మోహన్ రావు, శరత్ మరార్ లు నిర్మిస్తున్నారు. కాల భైరవ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# నితిన్ కు పెద్ద హ్యాపీ మూమెంట్




యంగ్ హీరో నితిన్ గత ఏడాది భీష్మ సినిమాతో మంచి సక్సెస్ ను దక్కించుకున్నాడు. గత ఏడాది విడుదల అయిన అతి కొద్ది సినిమాల్లో భీష్మ నిలవడంతో పాటు.. గత ఏడాది టాప్ చిత్రాల జాబితాలో కూడా భీష్మ నిలిచింది. భీష్మ సినిమా సక్సెస్ తర్వాత ఈ ఏడాది నితిన్ ఇప్పటికే చెక్ మరియు రంగ్ దే సినిమా లను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు. గత ఏడాది నుండి ఎంతో మంది స్టార్స్ ఇప్పటి వరకు తమ సినిమాలను విడుదల చేయలేక పోయారు. కాని నితిన్ మాత్రం మూడు సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చి మాస్ట్రో సినిమాతో కూడా రెడీ అయ్యాడు. ఇంత బిజీగా ఉన్న యంగ్ స్టార్ నితిన్ చెక్ సినిమా తో నిరాశ పర్చాడు. చెక్ సినిమా థియేటర్ లో ఆశించినట్లుగా ఫలితం దక్కించుకోలేక పోయింది. రంగ్ దే మాత్రం పర్వాలేదు అనిపించింది.నితిన్ చెక్ సినిమా విషయంలో థియేటర్ల పరంగా నిరాశ పర్చినా కూడా బుల్లి తెరపై టెలికాస్ట్ అయ్యి మంచి రేటింగ్ ను దక్కించుకుంది. ఆశ్చర్యకర విషయం ఏంటీ అంటే ఈ సినిమాను రంగ్ దే మరియు భీష్మల కంటే కూడా అధికంగా బుల్లి తెరపై చూశారట. చెక్ సినిమా ను థియేటర్ల లో జనాలు ఎక్కువగా చూడలేదు. దానికి తోడు ఓటీటీ ప్లాట్ ఫామ్ పై కాస్త ఆలస్యంగా రావడంతో పాటు పెద్దగా తెలుగు ఖాతాదారులు లేని ఓ ఓటీటీ ప్లాట్ పామ్ పై వచ్చింది. అందువల్ల చెక్ సినిమాను బుల్లి తెరపై ఎక్కువ మంది చూశారంటూ విశ్లేషకులు అభిప్రాం వ్యక్తం చేస్తున్నారు.నితిన్ మరియు ప్రియా ప్రకాష్ వారియర్ నటించిన ఈ సినిమా కు చంద్రశేఖర్ యేలేటి దర్శకత్వం వహించిన విషయం తెల్సిందే. షూటింగ్ ను తక్కువ సయంలో పూర్తి చేశారు. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే ఉరి శిక్ష పడ్డ ఖైదీ చెస్ నేర్చుకుని ఆడే ఆట.. శిక్షను తప్పించుకునేందుకు చేసిన ప్రయత్నంను ఈ సినిమాలో చూపించారు. విభిన్నంగా ఉన్నప్పటికి కమర్షియల్ ఎలిమెంట్స్ విషయంలో నిరాశ పర్చడం వల్ల థియేటర్లలో నిరాశ పర్చింది.. కాని బుల్లి తెరపై మాత్రం ఆకట్టుకుంది.

## గోపీచంద్ మలినేని రిలీజ్ చేసిన 'ఆకాశ వీధుల్లో' టీజర్..!




గౌతమ్ కృష్ణ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా "ఆకాశ వీధుల్లో". 'రంగస్థలం' 'కల్కి' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న వైజాగ్ భామ పూజిత పొన్నాడ ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి విడుదల చేసిన ఫస్ట్ లుక్ మరియు ఇతర రొమాంటిక్ పోస్టర్స్ సినిమాపై ఆసక్తిని కలిగించాయి. అలానే సిద్ శ్రీరామ్ పాడిన 'అయ్యయ్యయ్యో' సాంగ్ కూడా అలరించింది. ఈ క్రమంలో క్రాకింగ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని ఈ సినిమాకు సంబంధించిన టీజర్ ను రిలీజ్ చేసి చిత్ర బృందానికి విషెస్ తెలియజేసారు.సిద్ధు ఎవరి మాట వినని రాక్ స్టార్ అంటూ హీరో పాత్రని పరిచయం చేయడంతో 'ఆకాశ వీధుల్లో' టీజర్ ప్రారంభమైంది. అతనికి ఆల్కహాల్ - డ్రగ్స్ - అమ్మాయిలు - గొడవలు.. ఇలా చాలా అలవాట్లు ఉన్నప్పటికీ అతను మోస్ట్ సెలెబ్రెటెడ్ రాక్ స్టార్ అని చెబుతున్నారు. అయితే రాక్ స్టార్ లా బిహేవ్ చేయడం లేదని.. మాన్స్టర్ గా ప్రవర్తిస్తుంటాడని టీజర్ లో చూపించే ప్రయత్నం చేశారు. గౌతమ్ కృష్ణ లుక్స్ పరంగా బాగా కనిపించాడు. మ్యూజిక్ డైరెక్టర్ జుడా శాండీ అందించిన బ్యాగ్రౌండ్ స్కోర్.. విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీ బాగున్నాయి.మొత్తం మీద ఇంట్రెస్టింగ్ గా ఉన్న ఈ ఇంటెన్స్ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. రొటీన్ కు భిన్నమైన ప్రేమకథతో "ఆకాశ వీధుల్లో" చిత్రం తెరకెక్కుతోందని చిత్ర యూనిట్ తెలిపింది. జీకే ఫిల్మ్ ఫ్యాక్టరీ మరియు మనోజ్ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్స్ పై ఈ సినిమా రూపొందుతోంది. మనోజ్ జె.డీ - డీ.జె. మణికంఠ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



















Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989